నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
ఆదివారం | జూన్ 16, 2024 | www.navatelangana.com

ఊరిస్తున్న మేఘాలు

- చిటపట చినుకులకే
  పరిమితమైన చినుకులు

నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండలంలో ఊరిస్తున్న మేఘాలు చిటపట చినుకులకే పరిమితమైన వర్షపాతం మృగశిర కార్తి పూర్తికావస్తున్నప్పటికీ నేటి వరకు చిటపట చినుకులే కే రైతులు మొక్కజొన్న పత్తి తదితర పంటలు రైతులు సాగు చేశారు. వర్షాలు కురియకపోవటంతో రైతులు ఇప్పటివరకు విత్తనాలు సాగు చెయ్యలేదు విత్తనాలు సాగు



చేయడానికి రైతులు సాగు చేయటానికి సిద్ధంగా ఉన్నప్పటికీ వర్షాలు రాకపోవడంతో రైతులు ఆకాశం వైపు చూడాల్సిన పరిస్థితి నెలకొన్నది.

కేజీబీవీలో ఆరో తరగతి విద్యార్థుల

దరఖాస్తుల నిరాకరణ : ప్రజా సంఘాల నాయకులు

నవతెలంగాణ- హన్వాడ

మండల కేంద్రంలోఉన్న కస్తూర్బా పాఠశాలలో ఆరో తరగతి లో అడ్మిషన్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి వచ్చిన విద్యార్థులను తీసుకోకపోవడం దారుణమని కేవీపీఎస్ మండల అధ్యక్షుడు టంకర రాములు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఏ. లక్ష్మయ్య అన్నారు. మండలంలో ఉన్న కస్తూర్బా పాఠశాలలో చదివే విద్యార్థులు బహుజన బిడ్డలు దరఖాస్తు చేసుకోవడానికి వస్తే సీట్లు అయిపోయాయని చేప్పారు. ఇప్పటికే ఎక్కువ దరఖాస్తులు వచ్చాయని నిరాకరించడం అహంకారానికి నిదర్శమని అన్నారు. ప్రతి దరఖాస్తు తీసుకుని కేజీబీవీ నియమ నిబంధనల ప్రకారం సీట్లు ఇవ్వాలని కోరారు. అంతేగాని రాజకీయ ఒత్తిళ్లకు లొంగి సీట్లు ఇస్తే ఆందోళన నిర్వహిస్తామన్నారు. అంతేగాక దరఖాస్తు వచ్చిన వాటిని రిజిస్టర్లు నమోదు చేయడం కాకుండా ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు

పరిశ్రమలకు అనుమతులను నిర్దేశిత సమయం లో అందించాలి

- జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

జిల్లాలో టిఎస్ఐపాస్ ద్వారా పరిశ్రమల స్థాపనకు అవసరమైన అనుమతులను ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్దేశిత సమయం లోగా అందజెయాలని జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ జిల్లాలోపారిశ్రామికాభివృద్ధి, పరిశ్రమలకు అందించే ప్రోత్సాహక అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలలో ఉన్న పరిశ్రమ ప్రోత్సహక కమిటి ద్వారా జిల్లాలో టిఎస్ఐ పాస్ చట్టం2014 ప్రకారంఏర్పాటు చేయనున్న పరిశ్రమలకు వివిధ శాఖల ద్వారా జారీ చేయాల్సిన అనుమతులలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి సత్వరమే అనుమతులు ఇవ్వాలని ఆదేశించారు.జిల్లాలో టి.ప్రైడ్ ద్వారా ఎస్సీ, ఎస్టీ ఔత్సాహికులు నెలకొల్పిన ట్రాన్స్‌పోర్టు యూనిట్లకు పెట్టుబడి రాయితిని కలెక్టర్ మంజూరు చేశారు.ఎస్.సి.లకు ట్రాన్స్‌పోర్టు సెక్టార్ లో 13 మందికి,ఎస్టీలకు 45 మందికి,పి. హెచ్.సి కేటగిరీ కి చెందిన ఇద్దరికీ పెట్టుబడి సబ్సిడీ మంజూరు చేశారుఈ సమావేశంలో పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ బాబు రావు, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ భాస్కర్, భూగర్భ జలవనరుల శాఖ డి.డి.రాజేందర్,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర క్యాబినెట్ లో ముస్లింలకు ప్రాతినిధ్యం ఇవ్వాలి

- సబ్ కా సాత్ సబ్ కా వికాస్ నినాదం ఏమైంది?
- కాంగ్రెస్ సీనియర్ నేత హనీఫ్ అహ్మద్

నవతెలంగాణ- మహబూబ్ నగర్



కేంద్ర క్యాబినెట్ లో ముస్లిం మైనారిటీలకు ప్రాతినిధ్యం కల్పించాలని కాంగ్రెస్ సీనియర్ నేత హనీఫ్ అహ్మద్ డిమాండ్ చేశారు. సబ్ కా సాత్ సబ్ కా వికాస్ అంటూ ధాంబికాలు పలికిన పలుకులు ఆచరణలో ఏమయ్యాయని ప్రశ్నించారు. శనివారం ఆయన మహబూబ్‌నగర్‌లో మీడియాతో మాట్లాడుతూ ముస్లిం మైనారిటీలకు ప్రాతినిధ్యం లేని తొలి క్యాబినెట్ ఇదేనని, 14 నుండి 16శాతం ఉన్న ముస్లిం సామాజిక వర్గాన్ని మంత్రి వర్గంలోకి తీసుకోక పోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ వ్యాప్తంగా ముస్లిం మైనారిటీల సమస్యలపై క్యాబినెట్ లో ఎవరు ప్రాతినిధ్యం వహిస్తారని ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు. దేశంలో 1952 నుండి ఎన్నికలు జరుగుతున్నాయని, ప్రతి క్యాబినెట్ లోనూ ముస్లిం మైనారిటీలకు ప్రాతినిధ్యం లభించిందని తెలిపారు. ముస్లిం మైనారిటీలపై రాజకీయ కక్ష సాధింపులో భాగంగా ప్రస్తుత పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం వీరోచితంగా పోరాడి ప్రాణాలను పణంగా పెట్టిన మూల వాసులకు క్యాబినెట్ లో ప్రాతినిధ్యం లేక పోవడం భారత ప్రజాస్వామ్య వ్యవస్థ కు ఒక మాయని మచ్చ అని పేర్కొన్నారు. ఎఫ్ డీ ఐ ల కోసం అరబ్ దేశాల అధినేతల ముందు సాగిలబడే వారు అదే సమయంలో ఇక్కడి ముస్లిం మైనారిటీలను, వారి సమస్యలను, వారి ఆకలిని, దారిద్ర్యాన్ని విస్మరించడం శోచనీయం అన్నారు. ఈ దేశంలోని ముస్లింల స్థితిగతులపై రంగనాథ్ మిశ్రా కమిషన్ సహా అనేక కమిటీలు, కమిషన్లు నివేదికలు ఇచ్చాయని, వారి పరిస్థితి దళితుల కన్నా హీనంగా ఉందని సదరు నివేదికలు ఘోషిస్తున్నాయని ఈ సందర్భంగా హనీఫ్ అహ్మద్ తెలిపారు.

పాలమూరు సహకార అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ మేనేజింగ్ కమిటీ ఎన్నికల షెడ్యూల్ విడుదల

- జూన్ 27న పోలింగ్

నవతెలంగాణ -మహబూబ్‌నగర్

రాష్ట్ర సహకార ఎన్నికల అథారిటీ పాలమూరు సహకార అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ మేనేజింగ్ కమిటీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసినట్లు సహకార శాఖ డిప్యూటీ రిజిస్ట్రార్,ఎన్నికల అధికారి శనివారం టైటస్ పాల్ ఒక ప్రకటనలో తెలిపారు.పాలమూరు సహకార అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ మేనేజింగ్ కమిటీ ఎన్నికలకు జూన్ 18,19,20 తేదీలలో బ్యాంక్ ఆవరణంలో నామినేషన్‌లు ఉదయం 10.30 గ .ల నుండి మధ్యాహ్నం 2 గ.ల వరకు స్వీకరించనున్నట్లు ఎన్నికల అధికారి తెలిపారు. జూన్ 21 న నామినేషన్ ల పరిశీలన, జూన్ 22 నామినేషన్ ల ఉపసంహరణ,జూన్ 27 న పోలింగ్ ఉదయం 8గంటల నుండి సాయంత్రం 5 . గ ల వరకు పోలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు.మేనేజింగ్ కమిటీ(డైరెక్టర్) లో 12 సభ్యులకు గాను ఎస్.సి/ఎస్.టి.కి 1,మహిళలు 2,జనరల్ 9 కేటాయించినట్లు తెలిపారు.9 జనరల్ స్థానాలలో షేర్ హోల్డర్ లకు 3, డిపాజిటర్ లకు 2,బ్యాంకింగ్ రంగం లో అనుభవం ఉన్న వారికి 1,లీగల్,ఫైనాన్స్,వాణిజ్య, పరిశ్రమల రంగంలోఉన్న వారికి 3 డైరెక్టర్‌లుగా కేటాయించినట్లు ఆయన ఈ ప్రకటనలో తెలిపారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ రాజాపూర్



రాజాపూర్ మండలకేంద్రనికి చెందిన సున్నపు పెద్ద రాములు(66) అనారోగ్యంతో మరణించారు.మృతికి యువనేత చింపోడ్ అభిమన్యు రెడ్డి సంతాపం తెలిపారు.అనంతరం అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కప్పేరి బచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ హన్మగళ్ల నర్సింహులు, మాజీ ఉప సర్పంచ్ అల్లే శ్రీనివాస్, యువసేన ఉపాధ్యక్షులు సున్నపు శ్రీనివాస్, వట్టెం సత్తయ్య, జంగయ్య, యువసేన సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రాజాపూర్ :రాజాపూర్ మండలకేంద్రనికి చెందిన సున్నపు పెద్ద రాములు(66) అనారోగ్యంతో మరణించారు.మృతికి బీఆర్ఎస్ యువనేత చింపోడ్ అభిమన్యు రెడ్డి సంతాపం తెలిపారు.అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం వారి కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కప్పేరి బచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ హన్మగళ్ల నర్సింహులు, మాజీ ఉప సర్పంచ్ అల్లే శ్రీనివాస్, యువసేన ఉపాధ్యక్షులు సున్నపు శ్రీనివాస్, వట్టెం సత్తయ్య, జంగయ్య, యువసేన సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ హస్తమా...
పోలీసుల నిర్లక్ష్యమా

ఫ్రెండ్లీ పోలీసులం మేము...కాకిరెక్కతో కాగితం పంపితే వెంటనే స్పందిస్తాం. బాదితుల పక్షాన ఉండి నిందితుల నిగ్గు తేలుస్తాం.మాకు నిజాలు నిర్భయంగా చెప్పి న్యాయం పొందండి అంటూ మన పోలీసులు పేపర్ ప్రకటన ఇస్తుంటారు.అయితే వారు చేస్తున్న ప్రకటనలకు ఆచరిస్తున్న విధానాలకు ఏమాత్రం పొంతన లేకుండా ఉంది.గురువారం నారాయణపేట జిల్లా ఉట్కూరు మండలం చిన్నపొర్లలో జరిగిన ఘటన పట్ల తీవ్ర విమర్శలు వస్తున్నాయి. అసలు ఈ ఘటన వెనుక రాజకీయ హస్తమా పోలీసుల నిర్లక్ష్యమాలని పలువురు చర్చించు కుంటున్నారు.బాధితునిపై దాడులు జరుగుతుంటే పోలీసులకు సమాచారం ఇచ్చినా... స్పందించలేదని పలువురు అనేక విమర్శలకు తావిస్తోంది.

- నిర్లక్ష్యం ఖరీదు నిండు ప్రాణం గాలిలో
- భూతగాదాలపై పోలీసులకు సమాచారం ఇచ్చినా స్పందన వైనం
- ఎస్ఐ నిర్లక్ష్యంతో రెచ్చి పోయిన దయాదులు
- కట్టెలు, గొడ్డళ్లతో యువకుని హత్య
- ఫ్రాక్షన్‌ను తలపించిన మారణ హోమం
- బయపడుతున్న ప్రజలు



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

నారాయణపేట జిల్లా ఉట్కూరు మండలం చిన్నపోర్ల గ్రామంలో భూతగాదాలు హత్యలకు దారి తీశాయి.దాయాదుల చేతిలో సంజీవ్ (28) యువకుడిని దారుణంగా హత్య చేసిన ఘటన చోటు చేసుకొన్నది. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం ఎర్రగుండ్ల లక్ష్మప్పకు ఇద్దరు భార్యలు బాలమ్మ,తిప్పమ్మలు ఉన్నారు. మొదటి భార్య బాలమ్మకు సంజప్ప, రెండో భార్యకు పెద్ద సారప్ప చిన్నసారప్ప కుమారులున్నారు. లక్ష్మప్పకు తనకున్న 9 ఎకరాలను ముగ్గురు కుమారులకు సమానంగా పంచారు. ఈ భూ పంపకాలను బాలమ్మ కుమారుడు వ్యతిరేకిస్తూ వస్తున్నారు. సగం భాగం కావాలని పట్టుబట్టాడు. పలుసార్లు దాడులు జరిగిన సమయంలో పోలీసు స్టేషన్‌లో కేసులు సైతం పెట్టుకున్నారు. బాలమ్మ కుమారుడు గురువారం పొలంలో దున్నుతున్న సమయంలో తిప్పమ్మ కుమారులు అడ్డుకున్నారు.దీంతో రసాబసా పెరిగి బాలమ్మ కుమారుడు సంజీవ్‌ను కర్రలు, గొడ్డళ్లతో దాడి చేశారు. అపస్మారక స్థితిలో ఉన్న సంజీవ్‌ను ఆస్పత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ... మృతి చెందాడు.

నిర్లక్ష్యమే కారణం

ఇక్కడ సంజీవ్ హత్య వెనకాల పోలీసుల నిర్లక్ష్యం ఉందనే ఆరోపణలు ఉన్నాయి. గతంలో దయాదుల మధ్య భూతగాదాలు ఉండి కేసుల వరకు పోయాయి. ఇటీవల జరిగిన గొడవలలోనూ... పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్ఐకి సమాచారం ఇచ్చినా కనీసం స్పందించలేదనే విమర్శలు ఉన్నాయి.స్థానిక ఎమ్మెల్యేకు సైతం సమాచారం ఉన్నా... ఎస్ఐకి ఫోన్ చేసి గొడవల నివారణకు చర్యలు తీసుకోవాలని చెప్పలేదు. దీంతో గొడవ తారాస్థాయికి చేరుకొని సంజప్ప హత్యకు దారి తీసింది. ఈ గొడవపెరగడానికి ఇటు పోలీసులతో పాటు రాజకీయ నాయకుల ప్రమేయం ఉన్నట్లు తెలుస్తోంది.భూతగాదాల నివారణ చర్యలు తీసుకోవడంలో ఇటు రెవెన్యూ సిబ్బంది, అటు శాంతి బద్రతలను కాపాడటంలో పోలీసులు తీవ్రంగా విఫలం అయ్యారని గ్రామ ప్రజలు విమర్శిస్తున్నారు.

భూ తగాదాల హత్య కేసు లో ఐదు మందికి రిమాండ్

నవ తెలంగాణ ఊట్కూర్

మండల పరిధిలోని చిన్నపొర్ల గ్రామంలో భూ తగాదాలు మరణించిన సంజీవ్ విషయం పాఠకులకు తెలిసిందే శనివారం మండల కేంద్రమైన ఊట్కూర్ లో పోలీస్ స్టేషన్ లో జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేసు కు సంబంధించిన వివరాలను తెలిపారు ఏడుగురుపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు అందులో చిన్న వెంకటప్ప హైదరాబాదులోని ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు ఆరో సంజీవ్ పరారీలో ఉన్నట్టు తెలిపారు మిగతా ఐదు మంది అయినా గువ్వల సంజీవ్ (ఎ2) వెంకటప్ప (ఎ4) గుడి ఆశప్ప(ఎ5) గువ్వల శ్రీను(ఎ 6)గువ్వలి కిష్టప్ప (ఎ7) ను రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు ఊట్కూర్ ఎస్సైని సస్పెండ్ చేసినట్లు పేర్కొన్నారు



18న ధర్నాను జయప్రదం చేయండి



నవతెలంగాణ- జడ్చర్ల

ఉపాధి కూలీల పెండింగ్ బకాయి బిల్లుల కోసం జూన్ 18న జరిగే ధర్నాను జయప్రదం చేయండి. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి జగన్ ,కడియాల మోహన్ అన్నారు.జడ్చర్ల మండలంలోని నసురుల్లాబాద్, చర్లపల్లి, కిష్టంపల్లి ఉపాధి కేంద్రాలను పర్యటించారు,.. జడ్చర్ల మండలంలోని వివిధ గ్రామాలలో 2024 సంవత్సరానికి సంబంధించిన ఉపాధి కూలీ బకాయి డబ్బులు ఇవ్వాలని ఇతర సమస్యలు పరిష్కరించాలన్నారు. జడ్చర్ల మండలంలోని నసురుల్లాబాద్, చర్లపల్లి, కిష్టంపల్లి ఉపాధి కేంద్రాలను పర్యటించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ఆరు నెలలుగా గ్రామీణ వ్యవసాయ కూలీలు ఉపాధి పనులు నిర్వహించినప్పటికీ బకాయి కూలీ డబ్బులు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వం పని దినాలు 150 రోజులు. 400 రూపాయలు కూలి వ్యవసాయ కూలీ అకౌంట్లో సంవత్సరానికి 12,500 ఇస్తామన్న మాట ప్రకారం ఇవ్వాలని ఉపాధి కూలీలకు పనిముట్లు సరఫరా చేయాలని పని ప్రదేశాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని మేట్ల ను పునరుద్ధరించాలని సీనియర్ మేట్లను ఫీల్డ్ అసిస్టెంట్ గా గుర్తించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ యొక్క ఉపాధి కేంద్రాల సందర్శన కార్యక్రమంలో పల్లె మాసయ్య, పల్లె పద్మమ్మ ,సునీత, శ్రీశైలమ్మ, కొమరమ్మ, అనసూయ, లలిత, సువార్త ,సమంత, పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.26వేల ఇవ్వాలి

నవతెలంగాణ- జడ్చర్ల

రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించబోయే కొత్త 2 వ పిఆర్సి లో కనీస వేతనం 26,000 ఇవ్వాలనీ జిల్లా అధ్యక్షులు,ఆకుల వెంకటేష్. తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ)రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా దశల వారి పోరాటాలకు సిద్ధం కావాలని, జడ్చర్ల మున్సిపాలిటీలో కమిషనర్ రాజయ్యకు యూనియన్ ఆధ్వర్యంలో కలిసి మెమోరండం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆకుల వెంకటేష్, పట్టణ కమిటీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు, మహేష్,కేశవులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించబోయే చట్టంలో లో కార్మికులకు కనీస వేతనం 26000/ రూపాయలు నిర్ణయించాలని డిమాండ్ చేశారు. స్థానిక సమస్యలు అయినటువంటి. శానిటేషన్ విభాగంలో ఒక పూట



పని విధానాన్ని అమలు చేయాలని, కార్మికుల్ని పని ప్రదేశంలో ఫోటోలు దింపే కార్యక్రమానికి స్వస్తి పలికి హాజరు విధానాన్ని అమలుపరచాలని కమిషనర్‌కి తెలిపారు. గత 10సంవత్సరాలు 2012నుండి 2014వరకు కార్మికుల వేతనాలలో కటింగ్ చేసిన డబ్బులు కార్మికుల వ్యక్తిగత అకౌంట్లో జమచేసి, న్యాయం చేయాలన్నారు. దాదాపు 20 మంది కార్మికులు ప్రమాదంలలో, అనారోగ్య కారణాలతో చనిపోయి నారని ఆ యొక్క కుటుం బాలకు ఈపీఎఫ్ఓ నుండి రావాల్సిన ప్రయోజనాలు మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు వచ్చే విధంగా కమిషనర్ చొరవ తీసుకోవాల్సిందిగా కోరినారు. శానిటేషన్ విభాగంలో సానిటరీ ఇన్స్పెక్టర్ కార్మికుల్ని అసభ్య పదజాలంతో దూషిస్తున్నాడు కాబట్టి అతని పైన చర్యలు తీసుకోవాల్సిందిగా కమిషనర్ కి తెలిపినారు, వాటర్ సప్లై విభాగంలో కార్మికులకు 8 గంటల పని దినం అమలు చేయాలని కోరారు, ఈ యొక్క కార్యక్రమంలో యూనియన్ కోశాధికారి, విజయకుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కే కృష్ణ,,కార్యవర్గ సభ్యులు జి యాదయ్య ఎండి కరీం, అంజమ్మ, విద్యాసాగర్, దేవల్లి రాజు,,నరసింహులు, ఇందిరమ్మ,స్వరూప,, సరిత,భీమమ్మ, కొండమ్మ, డ్రైవర్లు గణేష్,పాండు, విద్యాసాగర్,పాల్గొన్నారు.

బ్యాంకు రుణాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

-ఏపీజీవీబీ రీజనల్ మేనేజర్ గోపాల్ రెడ్డి

నవతెలంగాణ- మిడ్జిల్

ప్రజలందరూ బ్యాంకులో అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలు ప్రభుత్వ గుర్తింపు పొందిన బ్యాంకుల ద్వారానే రుణాలు తీసుకోవాలని ఏపీజీవీబీ రీజనల్ మేనేజర్ గోపాల్ రెడ్డి ప్రజలకు సూచించారు. శనివారం మండలంలోని దోనూరు గ్రామంలో గ్రామీణ వికాస్ మిడ్జిల్ బ్యాంకు ఆధ్వర్యంలో ఆర్థిక ,అక్షరాస్యత అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మొబైల్ బ్యాంకు సేవల ద్వారా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఏటీఎం కార్డుల ద్వారా ప్రజలు సమయం వృధా కాకుండా డబ్బులు ఏటీఎంలో ద్వారా డ్రా చేసుకోవచ్చని సూచించారు. సంగమేశ్వర గ్రామీణ వికాస బ్యాంకు అందించే సేవలు మొబైల్ బ్యాంకింగ్ ఇంటర్నెట్ బ్యాంకింగ్ గురించి ప్రజలకు వివరించారు. సామాజిక భద్రత పథకాలు అయిన ప్రధానమంత్రి, జీవనజ్యోతి భీమా, యోజన సురక్షి అటల్ పెన్షన్ ,యోజనతో అర్హులైన ప్రతి ఒక్కరూ భాగ్యస్వాములు కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. బ్యాంకు రుణాలు సకాలంలో చెల్లించి తోటి వారికి సహకరించాలని కోరారు బ్యాంకు అప్పులు తీసుకొని సకాలంలో చెల్లించకుంటే తోటి వారికి బ్యాంకు రుణాలు ఎలా ఇస్తారని తెలిపారు. గ్రామీణ వికాస బ్యాంకు రైతులకు పేదల కోసం ఇన్సూరెన్స్ పథకం తీసుకొచ్చిందని బ్యాంకు ఎకౌంటు కలిగిన ప్రతి లబ్ధిదారులు ఇన్సూరెన్స్ చేసుకోవాలని సూచించారు 500 ఇన్సూరెన్స్ రూపాయలు చెల్లిస్తే ప్రమాదవశాత్తు చనిపోతే 10 లక్షల రూపాయలు వెయ్యి రూపాయలు ఇన్సూరెన్స్ బ్యాంకు చెల్లిస్తే 20 లక్షల రూపాయలు ప్రమాదవశాత్తు చనిపోతే బ్యాంకు ఇన్సూరెన్స్ అందిస్తుందని రైతులకు తెలిపారు. బ్యాంకులో అకౌంట్ ఉన్న ప్రతి ఒక్కరు ఇన్సూరెన్స్ తప్పక చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఐ సి మోడల్ మేనేజర్ గోవర్ధన్ మిడ్జిల్ సంగమేశ్వర గ్రామీణ వికాస్ బ్యాంకు మేనేజర్ రాజశేఖర్ ఫీల్డ్ ఆఫీసర్ శంకర్, మాజీ ఎంపీటీసీ మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ గౌడ్, నర్సింలు, రవి, బ్యాంకు సిబ్బంది సురేష్ రెడ్డి, గోపి ,కృష్ణ, పాల్గొన్నారు.

పైరవీకార్లకు అడ్డాగా లేబర్ ఆఫీస్

-సీఐటీయూ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి



నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

కోయిలకొండ మండలం దమ్మాయిపల్లి గ్రామంలో భవన నిర్మాణ కార్మికుల జనరల్ బాడీ సమావేశం బోయిని వెంకటయ్య అధ్యక్షతన జరిగింది. దీనికి ముఖ్య అతిథులుగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వర్దగాలన్న జిల్లా కోశాధికారి తిరుమలయ్యలు హాజరై ప్రసంగిస్తూ నిర్మాణ రంగంలో పనిచేస్తున్న తాపీ కార్మికులు, పెయింటర్స్ , పెయింటర్స్, స్టోన్ కట్టర్స్, టైల్స్ ,గ్రానైట్ తదితర రకాల కార్మికులు వెల్ఫేర్ బోర్డులోని లేబర్ కార్డుల కోసం వేలాదిమంది దరఖాస్తులు చేసుకున్న సైట్ ఓపెన్ కావడం లేదని, చేసుకున్న కార్డ్స్ రెన్యువల్ కాక నానా రకాల ఇబ్బందులకు గురవుతున్నారని. పెళ్లి కానుక ,డెలివరీ కానుక ,ప్రమాద బీమా, తదితర క్లేములు వేలాదిలో పెండింగ్లో పెట్టినరని. డిసిఎల్ ఆఫీస్ పైలేవికార్లకు అడ్డాగా మారిందన్నారు. నిర్మాణ రంగంలోని కార్మికుల సంక్షేమ బోర్డును పకడ్బందీగా వెల్ఫేర్ స్కీమ్స్ అమలు పరచాలని. ప్రమాద బీమా ను 6,30,000 నుంచి 10 లక్షల పెంచాలని. 30 వేల నుండి పెళ్లి కానుకను లక్ష రూపాయలకు పెంచాలన్నారు.డెలివరీ కానుకను 30 వేల నుంచి లక్షకు పెంచాలని వారు డిమాండ్ చేశారు.ఇందులో సామాజిక కార్యకర్త వెంకటేష్, సంఘం కార్యదర్శి కేశవులు, బోయ వెంకట్ రాములు, బోయిని బాలయ్య,వరద కనకయ్య వర్గ చెన్నయ్య బోయలాలు, మడమోని చిన్నవడయ్య ,జోగు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ గా విజయేంద్ర



నవతెలంగాణ - మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ జిల్లా కొత్త కలెక్టర్‌గా బి విజయేంద్ర రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. శనివారం రాష్ట్రవ్యాప్తంగా 20 మంది ఐఏఎస్ ల బదిలీలలో మహబూబ్ నగర్ జిల్లాకు కూడా కొత్త కలెక్టర్ ప్రకటించారు. ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న జి రవి నాయక్ ను హైదరాబాదుకు బదిలీ చేశారు.

ఫలించిన పీఈటీల 24 ఏళ్ల చిరకాల స్వప్నం

- సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

మహబూబ్ నగర్ : వ్యాయామ విద్య ఉపాధ్యాయలకు ఉన్నతీకరణతో పీఈటీల 24 ఏళ్లచిరకాల స్వప్నం నెరవేరిందని తెలంగాణ వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం (టీజీపెటా) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దూమర్ల నిరంజన్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని వ్యాయామ విద్య ఉపాధ్యాయుల చిరకాల కోరిక తీర్చినందుకు సీఎం రేవంత్ రెడ్డికి, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ దేవసనకు కృతజ్ఞతలు తెలిపారు. పీఈటీల ఉన్నతీకరణ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేసిన టీపీసీసీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డిని తెలంగాణ వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో శుక్రవారం రాత్రి ఘనంగా సన్మానం చేశారు.కార్యక్రమంలో టీజీపెటా జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణయ్య, ఉపాధ్యక్షులు అనంద్ కుమార్ కోశాధికారి మొగులాల్, మొయిన్, వినోద్ కుమార్, శ్రీనివాసులు, నాగరాజు, శంకర్, రాములు, రవి, భానుకిరణ్, రఘు, రాజు తదితరులు పాల్గొన్నారు.

మురుగునీరును తొలగించాలి



బాలానగర్ : బాలానగర్ మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయము వెనుక భాగాన మురుగునీరు చేరుకుపోయి ఇబ్బందుల గురవుతున్నామని కాలనీ వాసులు ఆందోళన చెందు తున్నారు. గత నెల రోజుల నుండి కాలనీలో మురుగునీరు పేరుకుపోవడంతో ఈగలు దోమలు సర్వవిహారం చేయటంతో కాలనీవాసులు అనేక ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు గ్రామ కార్యదర్శికి చెప్పిన గాని పట్టించు కోవడంలేదని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మురుగునీరును తొలగించే ఏర్పాటు చేయాలని కోరారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వెనికి బాగాన ముందు భాగాన అండర్ డ్రైనేజ్ కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. సర్పంచుల పదవీకాలం పూర్తి కావడంతో గ్రామ కార్యదర్శులు కొనసాగుతుంది .

పోలీస్ అధికారులకు సన్మానం



మహబూబ్‌నగర్ : ఎస్సీ, ఎస్టీ కేసులు నిందితుడికి జీవిత ఖైదు పడేటట్లు కృషి చేసిన పోలీస్ అధికా రులకు శనివారం మల్టీజోన్ ,2 ఐజి సుధీర్ బాబు సన్మానం చేశారు. ఐజి జోనల్ కార్యాలయంలో జరిగిన కార్యక్ర మంలో ఆయన మాట్లాడుతూ 04.02. 2016 బోయపల్లి గ్రామం వద్ద జరిగిన "షెడ్యూల్డ్ కులాల బాలికపై లైంగిక వేధింపుల" కేసులో నిందితుడు గోదా మల్లేష్,ఏమల్లికార్జున తండ్రి గోదా కృష్ణయ్య,, కులం గొల్ల వృత్తి ఆర్.ఎం.పి డాక్టర్(రాఘవేంద్ర క్లినిక్), బోయపల్లీ గ్రామము, మహబూబ్ నగర్ శారీరకంగా ఎదగని బాధిత బాలికపై బలవంతంగా లైంగిక దాడికి పాల్పడిన వారిపై అప్పట్లో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారని తెలిపారు.అప్పటి సబ్‌డివిఎస్ఎల్ పోలీస్ అధికారి, మహబూబ్‌నగర్ పి.కృష్ణమూర్తి విచారణ పూర్తి చేసి నిందితుడిని అరెస్టు చేసి జ్యూడీషియల్ రిమాండ్‌కు పంపించినట్లు వారు వెల్లడించారు.. ఛార్జ్ షీట్ వేయగా తదుపరి వి.శారదా దేవి, స్పెషల్ సెషన్ జడ్జి ఎస్సీ ఎస్టీ పిఓఏ యాక్ట్, అడిషనల్ డిస్టిక్ సెషన్ జడ్జి ఇరువర్గాల సాక్షులను విచారించిన తర్వాత ముద్దాయి గోదా మల్లేష్,ఏ మల్లికార్జునకి సెక్షన్ 376 క్రింది 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, ఐదు వేల రూపాయల జరిమానా దీనితో పాటు సెక్షన్ 3(2)యాక్ట్ క్రింద జీవిత ఖైదు, మూడు వేల రూపాయల జరి మానా విధించడం జరిగిందన్నారు. ఈ కేసు నందు విచారణ జరిపిన రాంబాబ్స్, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎస్సీ, ఎస్టీ కోర్టు మహబూబ్ నగర్, అప్పుటి మహబూబ్ నగర్ డిఎస్పి పి.కృష్ణమూర్తి, ప్రస్తుతం డిఎస్పి వెంకటేశ్వర్లుని, ఎల్ అశోక్ రెడ్డి పిసి 141 మహబూబ్ నగర్ రూరల్ పిఎస్, సురేష్ కుమార్, 154 ఎస్సీ/ఎస్టీ కోర్టిలైజర్ గా పనిచేసిన వీరందరినీ సన్మానించారు. ఈ కార్యక్రమం లో ఎల్ ఎస్ చౌహాన్ ఐపీఎస్ డిఐజి జోగులాంబ జోన్-7,అదనపు ఎస్పి రాములు, డిఎస్పి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మహిళా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



అమరచింత: రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమంకై అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తోందని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. శనివారం అమరచింత తహసిల్దార్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ వాకిటి శ్రీహరి చేశారు. అమరచింత మండల పరిధిలోని వివిధ గ్రామాలకు 43 కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు మంజూరయ్యావి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ మహిళల అభ్యున్నతకై ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. షాది ముబారక్, కళ్యాణ లక్ష్మి పథకాల ద్వారా వచ్చిన డబ్బులను మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ షేక్ చాంద్ పాషా, ఎంపీపీ చుక్కా మాలతి, జెడ్పిటిసి మార్యాసరోజ, కల్లుగీత సెల్ డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ నాగరాజ్ గౌడ్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆయుబ్ ఖాన్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎస్ఎం అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న జిల్లా కలెక్టర్

నవతెలంగాణ - వనపర్తి రూరల్



వనపర్తి జిల్లాకు కలెక్టర్గా పదవి బాధ్యతలు చేపట్టిన తేజస్ నందులాల్ పవర్ మన జిల్లాకు ఒకటి రెండు 2023న బాధ్యతలు స్వీకరించారని తిరిగి ఆరు మూడు 2023 నుంచి 22 3 2023 వరకు 18 రోజులు సెలవులపై వెళ్లారు ఆసమయంలో ఆశిష్ సంగ్వాన్ అదనపు బాధ్యతలు నిర్వహించారు.తిరిగి 23 నుంచి కలెక్టర్గా ఆయన బాధ్యతలను విజయవంతంగా నిర్వహించారు 2023న జరిగినటువంటి అసెంబ్లీ ఎన్నికలు 2024 ల జరిగినటువంటి పార్లమెంటు ఎన్నికలు అత్యంత పారదర్శకంగా నిర్వహించి విజయవంతం చేసి బదిలీపై వెళ్తున్నారు. మన జిల్లాకు నూతన కలెక్టర్గా ఖమ్మం జిల్లాలో మున్సిపల్ కమిషనర్గా బాధ్యతల నిర్వహిస్తూ తొలిసారిగా వనపర్తి కలెక్టర్గా ఆదర్శ్ సురభి 2018 ఐఏఎస్ బ్యాచ్ కి చెందిన కలెక్టర్గా నియమితులయ్యారు.

దివ్యాంగులకు జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం



నవతెలంగాణ - వనపర్తి రూరల్

దివ్యాంగులను అన్ని విధాలుగా ఆదుకోవడానికి ఎల్లవేళలా జిల్లా యంత్రాంగం సహకారం ఉంటుందని జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ అన్నారు శనివారం నాడు వికలాంగుల పునరావాస కేంద్రంలో బ్రింగ్ ఏ స్మైల్ ఫౌండేషన్ తరపున 26 మంది దివ్యాంగులకు వీల్ చైర్ లో పంపిణీ చేశారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు సేవ చేయడం ఎంతో గొప్ప విషయం అని వారిని ఆదుకోవడానికి ఎల్లవేళలా జిల్లా యంత్రాంగం తరపున సహకారం అందిస్తామని ఆయన అన్నారు దివ్యాంగుల కోసం జిల్లాలోని ఏడు వికలాంగుల పునరావాస కేంద్రాలు గొప్ప సేవలు అందిస్తున్నాయని ఈ కేంద్రాల్ని బలోపేతం చేయడం కోసం అన్ని రకాలుగా సహకారం అందిస్తామన్నారు. ఈ కేంద్రాలలో ఏవైతే అవసరాలు ఉన్నాయో వాటిని గుర్తించి జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా తమ దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరిస్తామన్నారు. దివ్యాంగులకు చేయూత అందించడంలో భాగంగా నేడు బ్రింగ్ ఏ స్మైల్ ఫౌండేషన్ తరపున వీల్ చైర్ల పంపిణీ చేయడం ఆనందంగా ఉందని ఆయన అన్నారు. ఈ ఫౌండేషన్ కూడా ఎల్లప్పుడూ దివ్యాంగుల సేవలు ముందుంటుందని వారి సేవలు ఎంతో గొప్ప వని ఆయన ప్రశంసించారు. వారి సేవలు రాబోయే కాలంలో కూడా ఇలాగే కొనసాగాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగేంద్ర అడిషనల్ డిఆర్డిఓ భీమయ్య ఫౌండేషన్ ప్రతినిధులు రాజశేఖర్ వినోద్, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు డిపిఎంలు, ఏపీఎంలు, సీసీలు, సెర్ప్ తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

16నుంచి సీఐటీయూ శిక్షణ తరగతులు

నవతెలంగాణ - వనపర్తి రూరల్

జూన్ 16 ఆదివారం జూన్ 17 సోమవారం రెండు రోజులపాటు సిఐటియు వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సిఐటియు అనుబంధ సంఘాల కార్యకర్తలకు ట్రేడ్ యూనియన్ శిక్షణ తరగతులు వనపర్తి పాత వ్యవసాయ మార్కెట్లో శ్రీనిక బంకేట్ హాల్లో నిర్వహించనున్నట్లు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు తెలిపారు.16న ఉదయం దోపిడి దోపిడి పద్ధతులు అనే అంశంపై ఆవాస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జబ్బర్ మధ్యాహ్నం సరళీకరణ విధానాలు కార్మికులపై ప్రభావం అనే అంశంపై సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి భూపాల్ 17న ఉదయం వర్తమాన పరిస్థితులు కులం మతం శాస్త్రీయ అవగాహన అనే అంశంపై రాష్ట్ర ఉపాధ్యక్షులు పి జయలక్ష్మి మధ్యాహ్నం వివిధ కార్మిక సంఘాలు సిఐటియు విశిష్టత నిర్మాణ ం అనే అంశాలపై వనపర్తి జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు క్లాసులను బోధిస్తారని తెలిపారు. సిఐటియు అనుబంధ సంఘాలు అన్ని సంఘాల అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారులు ముఖ్యమైన నాయకత్వం అందరూ 14 మండలాల నుండి విచ్చేసి జయప్రదం చేయాలని ఆయన కోరారు.

ఆబ్కారి శాఖ వారి ఆకస్మిక తనిఖీలు

నవతెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు, అమరచింత ఉమ్మడి మండలలో వనపర్తి జిల్లా టాస్క్ ఫోర్స్ టీం ఆధ్వర్యంలో శనివారం ఉదయం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. సందర్భంగా ఆత్మకూర్ ఆబ్కారి ఎస్సై కృష్ణ కాంత్ మాట్లాడుతూ.. నాలుగు లీటర్ల సారా, రెండు కేసులు, ఇద్దరు మనుషులను అదుపులోకి తీసుకోవడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఆత్మకూరు మండల పరిధిలోని బాలకిష్టపూర్ తాండలో ఒక కేసు,అమరచింత కొత్త తండాలో ఒక కేసు పట్టుకొని వచ్చి విచారణ చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. .నాటుసారా అమ్మితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి ఆబ్కారి సిఐ వెంకట్ రెడ్డి , కొత్తకోట సీఐ కరుణ ,ఆత్మకూరు ఎస్సై కృష్ణకాంత్ ,ఆబ్కారి సిబ్బంది బీరన్న, సత్యనారాయణ, ప్రవీణ్, హరీశ్,లక్ష్మి..పాషా. జనార్ధన్, రాజు, షరీఫ్. నిరంజన్, లక్ష్మి, రాధిక,. మన్యం.తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను సందర్శించిన ఎమ్మెల్యే

నవ తెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణ, మండల పరిధిలోని గుంటి పల్లి గ్రామంలో శనివారం గ్రామ కాంగ్రెస్ నాయకులు బుచ్చన్న చనిపోయారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి గ్రామంలోని మృతుడి గృహాన్ని సందర్శించి మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు .ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. అదేవిధంగా ఆత్మకూరు పట్టణంలోని సోషల్ మీడియా కన్వీనర్ కే రాఘవేంద్ర తల్లి చనిపోవడం జరిగింది.వీరి కుటుంబాన్ని సందర్శించి సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.కార్యక్రమంలో రాష్ట్ర గీత సంగం చైర్మన్ నాగరాజ్ గౌడ్, ఆత్మకూరు మండల అధ్యక్షులు పరమేష్ ,నియోజకవర్గ నాయకులు తులసి రాజు ,పట్టణ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు ,మాజీ మండల అధ్యక్షులు రహమతుల్లా,శ్రీనివాసులు, గాలిపంపు శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి జిల్లా నూతన కలెక్టర్ గా ఆదర్శ్ సురభి

నవతెలంగాణ - వనపర్తి రూరల్



వనపర్తి జిల్లాకు నూతన కలెక్టర్గా ఆదర్శ్ సురభి రానున్నారు. ఈయన ఖమ్మం మున్సిపాలిటీలో కమిషనర్ గా పనిచేస్తూ మన జిల్లాకు కలెక్టర్గా నియమితులయ్యారు 2018 ఐఏఎస్ బ్యాచ్ని తెలిసింది.

సీసీరోడ్డు నిర్మాణ పనుల ప్రారంభం

నవతెలంగాణ - వనపర్తి రూరల్

గణపురం మండలం దొంతికుంట తండా నుండి కుంట ముండలి తండా వరకు సిసి రోడ్ నిర్మాణం పనులను అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు ఈ సందర్భంగా ఎంపీటీసీ విజయలక్ష్మి రాజు నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మెగా రెడ్డి చొరవ తీసుకొని తండాలను అభివృద్ధి చేయడంలో ముందు ఉంటున్నాడని తెలిపారు. అందులో భాగంగా ఈ రోడ్డు నిర్మాణం జరుగుతుందన్నారు. రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యత పాటించాలని, అధికారులకు గుత్తె దారులకు ఆమె సూచించారు



దుంపాయి కుంటలో తక్షణమే ఇండ్ల పట్టాలివ్వాలి

- పట్టాల పంపిణీలో అధికారుల అలసత్వం
- లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలు ఇవ్వకుంటే ఉద్యమం చేస్తాం
- సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్వెస్లీ



నవతెలంగాణ - అమరచింత

అమరచింత మున్సిపాలిటీలోని దుంపాయి కుంటలోని ప్రభుత్వ స్థలంలో లబ్ధిదారులకు తక్షణమే ఇండ్ల పట్టాలు ఇవ్వాలని సీపీఐ(ఎం) పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. శనివారం సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో పట్టణంలోని దుంపాయి కుంటలో సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జాన్ వెస్లీ మాట్లాడుతూ గత ఏడా దిన్నరగా ఇండ్లు లేని నిరుపేదలు ఆ ప్రాంతంలో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న ప్రభుత్వ అధికారులు ఇప్పటివరకు స్పందించకపోవడం విచారించదగ్గ విషయమని ఆయన ఆందోళన చెందారు. 1997లో ఆనాటి మాజీ ఎమ్మెల్యే దయాకర్ రెడ్డి దుంపాయి కుంటలో 14 ఎకరాల ప్రభుత్వ స్థలంలో 350 పైగా లబ్ధిదారులకు ఇండ్ల పట్టాల ధ్రువీకరణ పత్రాలను పంపిణీ చేశారు. ఆనాటి నుంచి నేటి వరకు ప్రభుత్వ అధికారులు అట్టి భూమిలో లబ్ధిదారులకు పొజిషన్ చూపించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన ఆందోళన చేశారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో లబ్ధిదారులతో గుడిసెలు వేసి ధర్నాలు, రాస్తారోకోలు చేసిన ఇప్పటివరకు ప్రభుత్వ అధికారులు లబ్ధిదారులకు ఇండ్ల పట్టాల పంపిణీ చేయకుండా అలసత్వం వహిస్తున్నారని ఆయన విచారం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో సాధారణ ఎన్నికలు, పార్లమెంటు ఎన్నికలు కోడ్ ల నేపథ్యంలో అధికారులు సమస్యను పరిష్కరించడంలో అలసత్వం వహించారని తెలిపారు. ఎన్నికల కోడులు ముగిసిన కూడా ఇప్పటివరకు అధికారులలో ఎలాంటి స్పందన కనపడడం లేదని ఆయన ఆందోళన చెందారు. తక్షణమే అధికారులు స్పందించి లబ్ధిదారులందరికీ ఇండ్ల పట్టాల పంపిణీ, ఇండ్ల పొజిషన్ చూపించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో లబ్ధిదారుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు మహమూద్, జిల్లా కమిటీ సభ్యులు బి వెంకటేష్, మండల నాయకులు అజయ్, బుచ్చన్న, కురుమన్న, శ్రీనివాసులు, వసంత, మాణిక్యమ్మ, మంజుల, జమ్మన్న, శ్యాసోన్ తదితరులు పాల్గొన్నారు,

'గ్రామాల అభివృద్ధికి అందరూ సహకరించాలి'



అమరచింత: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలను అభివృద్ధి చేయుటకు ప్రత్యేక దృష్టి పెట్టి నిధులను మంజూరు చేయుటకు కృషి జరుగుతున్నదని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. శనివారం అమరచింత మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చుక్కా మాలతి అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి,, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిలు హాజరయ్యారు.ఈ సందర్భంగా వాకిటి శ్రీహరి మాటాడుతూ గ్రామాల అభివృద్ధియే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. మండలంలోని వివిధ గ్రామాలలో రెండు కోట్ల నిధులతో సిసి రోడ్ల నిర్మాణం కై నిధులను మంజూరు చేసి నిర్మాణాలు చేపట్టడం జరిగిందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల కాలంలోనే మక్తల్ నియోజకవర్గానికి 6 కోట్ల నిధులు మంజూరు చేసిందని శ్రీహరి తెలిపారు. ఆ నిధులతో గ్రామాలలో సిసి రోడ్లు, పాఠశాలల గదుల నిర్మాణం, మంచి నీటి ఎద్దడిని తీర్చేందుకు బోర్లను వేయడం జరిగిందని ఎమ్మెల్యే వివరించారు.అమరచింత మున్సిపాలిటీ లోని ప్రభుత్వ పాఠశాలలకు ఒక కోటి 60 లక్షలు మంజూరు చేసి మరమ్మత్తులు, నూతన గదులను నిర్మాణం చేయుటకు పనులను చేపట్టేందుకు కృషి జరుగుతున్నదని తెలిపారు. మండలంలో ప్రభుత్వ అధికారులు గ్రామాల అభివృద్ధికి సహకరించి కృషి చేయాలని కోరారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా అధికారులు చూడాలని శ్రీహరి ఆదేశించారు. మండలంలోని ధర్మాపూర్, చంద్రఘడ్, మస్తీపూర్ బీటీ రోడ్ల నిర్మాణం కై ఏర్పాట్లు జరుగుచున్నదని తెలిపారు.

నిరుద్యోగ సమస్య అంతటా ఉంది.
జడ్పీ చైర్మన్ లోక్ నాథ్ రెడ్డి.

ప్రపంచమంతట నిరుద్యోగ సమస్య ఉందని దానిని ఎవ్వరూ పరిష్కారం చేయలేరని జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి ఆందోళన చెందారు. ఉన్నత చదువులను చదివి నిరుద్యోగులు ఇతర దేశాలలో, మన దేశంలో కూడా కోట్లాదిమంది నిరుద్యోగులు ప్రైవేటు ఉద్యోగాలలో ఉండి పనిచేస్తున్నారని తెలిపారు.మండల సర్వసభ్య సమావేశంలో లోకనాథ్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో అభివృద్ధి పనులు చేయుటకు అధికారులందరూ నీతి నిజాయితీ పనిచేయాలని కోరారు. సమావేశంలో అధికారుల పనితీరుపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, తహసిల్దార్ షేక్ చాంద్ పాషా, జడ్పిటిసి మార్యాసరోజ, వైస్ ఎంపీపీ బాల్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అమరచింతలో వక్ఫ్ బోర్డు భూముల కబ్జా

- 72 ఎకరాల వక్ఫ్ బోర్డ్ కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకుంటాం
- అమరచింత మున్సిపాలిటీలో జరిగిన అవినీతిపై దర్యాప్తు చేస్తాం
- పురపాలక చైర్స్ పర్సన్ భర్త, కమిషనర్ కుమ్మక్కై అక్రమ అవినీతికి పాల్పడ్డారు
- కాంగ్రెస్ పార్టీ కల్లుగీత సెల్ డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ కేశం. నాగరాజు గౌడ్



నవతెలంగాణ - అమరచింత

అమరచింత మున్సిపాలిటీలోని వక్ఫ్ బోర్డ్ కు సంబంధించిన 72 ఎకరాల భూమి కబ్జాకు గురైందని కాంగ్రెస్ పార్టీ కల్లుగీత సెల్ డిపార్మెంట్ రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ ఆరోపించారు. శనివారం అమరచింతలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో కేశం నాగరాజు గౌడ్ మాట్లాడుతూ అనేక ఏండ్లుగా ముస్లింలకు సంబంధించిన వక్ఫ్ బోర్డు భూములు వివిధ సర్వే నంబర్లలో ఉన్న భూములన్నియు ఇతరులు కబ్జా చేసి అక్రమ అవినీతికి పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. కబ్జా కోరల్లో చిక్కుకున్న ఒక బోర్డు భూములన్నిటిపై సమగ్రమైన న్యాయవిచారణ చేయిస్తామని హెచ్చరించారు. వక్ఫ్ బోర్డ్ కు 72 ఎకరాల భూమిని సాధిం చుట కు రాష్ట్ర ముఖ్యమంత్రికి, ముస్లిం మైనార్టీ కమిషనర్కు, ముస్లిం మైనార్టీ రాష్ట్ర చైర్మనుకు, ఫిర్యాదులు చేసి అట్టి భూములను మళ్లీ తెచ్చేందుకు కృషి చేస్తామని తెలిపారు. మండలంలోని నాగలకడుమూరు,పామిరెడ్డి పల్లె, కొంకన్వానిపల్లి, మస్తీపూర్ గ్రామాలలో ప్రభుత్వ భూములు కబ్జాకు గురైన వాటిపై దర్యాప్తు చేయిస్తామని తెలిపారు.

కాగా అమరచింత మున్సిపాలిటీ లని పెద్ద చెరువు శికం భూమిలో 8 ఎకరాల భూమిని బిజెపి నాయకుడు క్యామ భాస్కర్ కబ్జా చేసి పట్టా సంపాదించుకున్నాడని ఆయన ఆరోపించారు. ఆ బిజెపి నాయకుడు ఫోర్జరీ సంతకాలు చేసి శిఖం భూమిని కబ్జా చేశారని ఆరోపించారు. కబ్జా చేసిన శిఖం భూమిపై న్యాయ విచారణ చేయించి కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అమరచింత మున్సి పాలిటీలో పెద్ద ఎత్తున అక్రమ అవినీతి జరిగిందని నాగరాజుగౌడ్ ఆరోపించారు. మున్సిపాలిటీ కమిషనర్ మహమ్మద్ కాజా, చైర్ పర్సన్ భర్త నాగభూషణం గౌడ్ కుమ్మక్కై నిధులను అక్రమంగా దుర్వినియోగం చేశారని తెలిపారు. మున్సిపాలిటీ లో గత నాలుగు సంవత్సరాలుగా జరిగిన అవినీతిపై బట్టబయలు చేసేందుకు ఏర్పాట్లు చేశామని ఆయన తెలిపారు. పురపాలక కౌన్సిలర్లకు ఏమాత్రం తెలియకుండా అవకతవకలకు పాల్పడుతూ అధికారులు, చైర్పర్సన్ భర్త పెద్ద ఎత్తున అవినీతి కుంభకోణాన్ని చేశారని ఆరోపించారు. చైర్ పర్సన్ భర్త రాజకాలపై ఖచ్చితముగా సమగ్ర నివేదికను తయారుచేసి రాష్ట్ర ముఖ్యమంత్రికి, పురపాలక చైర్మన్, రాష్ట్ర పురపాలక కమిషనర్ కు, జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసి న్యాయవిచారణ చేయిస్తామని తెలిపారు.కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి అయుబుఖాన్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కేజీ మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అరుణ్ కుమార్, నాయకులు తిరుమలేష్, విష్ణు, హనుమంతు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ శ్రీ 41వ వర్ధంతి



నవతెలంగాణ - వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో శనివారం శ్రీశ్రీ 41వ వర్ధంతి వేడుకలను టీజేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ప్రజా వాగ్గేయకారుడు రాజారం ప్రకాష్ మాట్లాడుతూ మానవుడే నా సందేశం మనుస్సుడే నా సంగీతం అని ఎలుగెత్తి చాటిన మహాకవి శ్రీశ్రీ అని ఆయన అన్నారు ఈయన తెలుగు కవిత్వాన్ని శాసించి రక్షించిన మహా కవి అని 1950లో పుస్తక రూపం ధరించిందని 1955లో అభ్యుదయ రచయితల సంఘానికి అధ్యక్షుడు అయ్యారని ఆయన సాహితీ సృష్టి కావ్యానికి 1966లో సోవియట్ వారు నెహ్రూ అవార్డు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు 79 లో రాజ్యలక్ష్మి ఫౌండేషన్ వారి మొదటి అవార్డును దక్కించుకున్న మహాకవి అని ఆయన అన్నారు. నేను సైతం ప్రపంచాగ్నికి సమెత నొక్కటీ ఆహుతినిచ్చానంటూ పట్టణాలలో పల్లెలలో బట్ట బయలు సముద్రమందు ప్రపంచమంతా ప్రతిధ్వనిస్తుందంటూ భయంకరంగా ప్రపంచం ఒక పద్మవ్యూహం కవిత్వం తీరని దాహం అంటూ అన్నారు. కూటి కోసం కూలి కోసం పట్టణంలో బ్రతుకుదామని తల్లి మాటలు చెవిని పెట్టక బయలుదేరిన బాటసారి కి మూడు రోజులు ఒక తీరుగా నడుస్తున్న దిక్కు తెలియని విషయాలు తన కవిత్వంలో సృష్టించాడని ఆయన అన్నారు. కార్యక్రమంలో భూరోజు గిరిరాజా చారి ,నాయకంటి నరసింహ శర్మ ,జిల్లా ఎస్సీ ,ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు గంధం నాగరాజు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, మండల దేవన నాయుడు ,బాలయ్య, అడ్వకేట్ కృపానంద గౌడ్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

నేషనల్ మీన్స్ మెరిట్ ఫలితాల్లో వీపనగండ్ల విద్యార్థులు ఎంపిక

నవ తెలంగాణ - వీపనగండ్ల

నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్షిప్ ఫలితాల్లో వీపనగండ్ల జడ్.పి.హెచ్.ఎస్ బాలుర ముగ్గురు విద్యార్థులు ఎంపిక కావడం జరిగిందని ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగా 43 మంది విద్యార్థులకు ఎంపిక నారు.దాంట్లో ముగ్గురు గౌతమ్ చక్రి, అభిషేక్ ,జోష్ణ వీపనగండ్ల జడ్.పి.హెచ్.ఎస్ బాలుర పాఠశాలకు చెందిన విద్యార్థులను శ్రీనివాసరెడ్డి తోపాటు ఉపాధ్యాయులు అభినందించి శాలువాతో ఘనంగా సత్కరించారు . స్కాలర్షిప్ పొద్దున విద్యార్థులు తొమ్మిదవ తరగతి నుండి 12వ తరగతి వరకు ప్రతి సంవత్సరం ఒక్కొక్క విద్యార్థికి 12 వేల రూపాయలు కేంద్ర ప్రభుత్వం నుంచి నేరుగా వారి ఖాతాలో జమ కావడం జరుగుతుందన్నారు. ఈ సౌకర్యం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మాత్రమే ఉందన్నారు. అందుకే గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేరిపించినట్లయితే ఉచిత పుస్తకాలు దుస్తులు మరియు మధ్యాహ్న భోజనం నోటు పుస్తకాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. మౌలిక వసతులతో పాటు , విద్యార్థులకు విద్య బోధించడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేశ్వర్ ,బాలు ,మౌలానా, శేఖర్ నాయుడు సిఆర్పి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

గుండె పోటుతో వ్యక్తి మృత్తి

నవతెలంగాణ - చిన్నంబావి

మండల పరిధిలోని అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన వేణు గౌడ్ ఆకస్మికంగా గుండె పోటుతో మరణించిన భౌతిక దేహాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించిన చిన్నంబావి మండల యంపిపి సోమేశ్వరమ్మ టిఆర్ఎస్ సీనియర్ నాయకులు చిన్నారెడ్డి స్థానిక మాజీ సర్పంచ్ రామస్వామి కుర్మయ్య ఈ సందర్భంగా యంపిపి వేణు గౌడ్ కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి మనోధైర్యాన్నిచ్చి పది వేల రూపాయలు ఆర్థిక సహకారం అందించి భవిష్యత్తులో వేణు గౌడ్ భార్య భారతిని ఆదుకుంటామని హామీ ఇచ్చారు వేణు గౌడ్ %ణజివీ% డ్రైవింగ్ లో వున్న సందర్భంగా ఆ కుటుంబం పెద్ద దిక్కు గుండె జబ్బుతో కోల్పోయిన సందర్భంగా వేణు గౌడ్ భార్యకు రెండు లక్షలు రూపాయలు యజమాని తో యంపిపి సోమేశ్వరమ్మ సీనియర్ నాయకులు చిన్నారెడ్డి పెద్దల సమక్షంలో ఒప్పించి యిప్పించారు

ఆసక్తి కలిగిన వారు అప్లై చేసుకోవాలి

మదనాపురం :వనపర్తి జిల్లాలోని పలు విద్యాశాఖలకు సామాగ్రిని పంపిణి చేసేందుకు ఆసక్తి కలిగిన వారి నుండి జిల్లా కొనుగోలు కమిటి టెండర్ దరఖాస్తులను ప్రవేశ పెట్టినట్లు గురుకుల ప్రిన్సిపల్ జిఎస్ రవీందర్ తెలిపారు.వనపర్తి జిల్లా కొనుగోలు కమిటి చైర్మన్ సూచనల మేరకు శనివారం నాడు మదనాపురం సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ప్రిన్సిపల్ రవీందర్ విలేఖరులతో మాట్లాడారు.జిల్లాలో ఉన్న బాలికలు,బాలుర వసతి కళాశాలలు,పాఠశాలలకు వస్తువులను,కూరగాయలు,పండ్లు, పాలు,గుడ్లు,చికెన్,మటన్ సరఫరా చేయడానికి టెండర్ దారులు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వాసులుగా ఉండి లైసెన్సుతో పాటు మూడు సంవత్సరాల సరఫరా అనుభవం ఉండాలని గుర్తు చేశారు.పారములు సంబంధిత జిల్లా కార్యాలయములో,సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ఐడిఓసి వనపర్తి నందు వారి నియమ నిబంధలతో లోబడి సీల్డ్ కవర్లను పేర్కొన్న సంస్థలకు కోరినట్లు వెల్లడించారు.టెండరు ఫారం ప్రారంభతేదీ ఈ నెల 14కాగ సమర్పించు తేదీ ఈ నెల 22 అని సీల్డ్ పారమ్ తెరవబడేది జూన్ 26న ఉంటుందన్నారు. జిల్లా కొనుగోలు చైర్మన్ సూచనలతో ఆసక్తి కలిగిన వారు టెండరులో పాల్గొనాలని సూచించారు.

ఐదురూపాయల భోజన పథకాన్ని ఏర్పాటు చేయాలని తహసీల్దార్ కు వినతి

వనపర్తి రూరల్ :వనపర్తి లో ఐదు రూపాయల భోజనం పథకం ఏర్పాటు చేయాలని దళిత రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు గంధం సుమన్ మాదిగ శనివారం వనపర్తి తహసీల్దార్ యాదగిరి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2018లో వనపర్తిలో ఐదు రూపాయల భోజనం పథకం ఏర్పాటు చేయాలని దీక్ష కొనసాగించామని ప్రజాప్రతినిధులకు అధికారులకు వినతి పత అందజేస్తున్న కూడా నేటి వరకు ఐదు రూపాయల భోజనం పథకం అమలు చేయడం లేదని వనపర్తికి రోజు 14 మండలాల వివిధ గ్రామాల ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు ఇతరత్రా సమస్యలకు వనపర్తికి వస్తూ ఉంటారని వారి దగ్గర డబ్బులు లేక మధ్యాహ్నం భోజనం చేయకుండా పస్తులతో ఉంటున్నారని ఈ పథకం ద్వారా పేద ప్రజల ఆఖరి తీర్చాలని ఆయన కోరారు ఆయన వెంట మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల వెంకటేష్ ,శంకరయ్య, బాలనాగయ్య, తిరుపతయ్య, నాగరాజు, మన్యం తదితరులు ఉన్నారు

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



నవతెలంగాణ - వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రాలు టీచర్స్ కాలనీలో 26 వార్డులో మరణించి నటువంటి యాటగిరి లక్ష్మయ్య మరణించి నటువంటి విషయాన్ని వార్డు కౌన్సిలర్ జంపన్న యాదవ్ ఏర్పుల రాములు యాదవ్ ఎమ్మెల్యే మెగా రెడ్డి కి సమాచారం ఇవ్వగా మృతుని కుటుంబానికి స్థానిక కౌన్సిలర్ జంపన్న యాదవ్ ఐదువేల రూపాయలను ఆర్థిక సహాయం అందజేశారు. ఆ కుటుంబానికి ఓదార్పునిస్తూ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుం దని వారి కుటుంబానికి ఓదార్పును అందజేశారు. మృతదేహానికి పూల మాలవేసి నివాళులర్పించి ఎల్లవేళలా కుటుంబానికి మేఘారెడ్డి అండగా ఉంటారని లక్కాకుల సతీష్ పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ఓబీసీ పట్టణ అధ్యక్షుడు బొంబాయి మన్నెంకొండ మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు చిలుక రవి అన్నారు

వనపర్తి రూరల్ :వనపర్తి మండలం అంజనేయగిరి గ్రామానికి చెందిన కావాలి బక్కయ్య మృతి చెందారు. విషయాన్ని స్థానికుల ద్వారా సమాచారం తెలుసుకున్న ఏఐసిసి డాక్టర్ జిల్లెల్ల ఆదిత్య రెడ్డి మృతుని కుటుంబాన్ని పరామర్శించి వారీ కుటుంబానికి ఓదార్పుఇచ్చారు అనంతరం ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు ఆయన వెంట వనపర్తి మండల అధ్యక్షులు వెంకట నారాయణ, గ్రామ యూత్ అధ్యక్షులు బాలు, తిరుపతయ్య గడ్డం వినోద్ యాదవ్ తదితరులు ఉన్నారు

వనపర్తి రూరల్ :వనపర్తి జిల్లా కేంద్రంలో కాశీంనగర్లో మరణించిన జక్కుల గొల్ల చిన్న రాములు, మరణించిన విషయాన్ని వనపర్తి మండల అధ్యక్షులు రవికిరణ్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోగా ఎమ్మెల్యే ఆ కుటుంబాన్ని పరామర్శించి వారికి ఓదార్పునిచ్చారు అండగా కాంగ్రెస్ పార్టీ మీకు వెన్నంటూ ఉంటుందని వారికి ధైర్యాన్ని ఇచ్చారు. అనంతరం ఆ కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
ఆదివారం | జూన్ 16, 2024 | www.navatelangana.com

నాగర్‌కర్నూల్ జిల్లా నూతన కలెక్టర్‌గా బాదావత్ సంతోష్



నవతెలంగాణ-కందనూలు
నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ బదిలీ అయ్యారు. నాగర్‌కర్నూల్ జిల్లా నూతన కలెక్టర్‌గా మంచిర్యాల నుంచి బదిలీపై వచ్చిన బాదావత్ సంతోష్ నేపథ్యం ఇలా ఉంది. 2016 బ్యాచ్‌కి చెందిన ఆయన ఐఏఎస్‌గా ఎంపికై తెలంగాణలో కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. మంచిర్యాల కలెక్టర్‌గా 2023 ఫిబ్రవరి 1 నుంచి బాధ్యతలు చేపట్టారు.

అసత్పూర్ భూములను సాగు చేస్తున్నరైతులకు పట్టాలివ్వాలి

- పేదలందరికీ ఇంటి స్థలాలు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి
- సీపీఐ(ఎం) జిల్లా ప్రధాన కార్యదర్శి వర్ధం పర్వతాలు




నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్
అసత్పూర్ భూములనున సాగు చేస్తున్న రైతులకు పట్టాలివ్వాలని సీపీఐ(ఎం) జిల్లా ప్రధాన కార్యదర్శి వర్ధం పర్వతాలు డిమాండ్ చేశారు. శనివారం కొల్లాపూర్ మండల కేంద్రంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశం సలీం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ కొల్లాపూర్ మండల పరిధిలో మొల్లచింతలపల్లి శివారులో అసత్పూర్ భూములు పేదలు సాగు చేస్తున్న రైతులకు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. గత 40ఏండ్ల నుంచి రాజా గారి అసత్పూర్ భూములు పేదలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ప్రజలు సాగు చేసుకుని జీవనం కొనసాగిస్తున్న రైతులకు హక్కు పత్రాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో గతంలో అనేక సంవత్సరాలుగా పోరాటాలు చేస్తునానరు. కాబట్టి తక్షణమే పట్టాలిచ్చి వారిని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. అమలు చేయని యెడల సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) కొల్లాపూర్ మండల కార్యదర్శి బి.శివవర్మ, పెద్ద కొత్తపల్లి మండల కార్యదర్శి దశరథం, మండల నాయకులు ఎండీ.సలీం, సురేందర్, బత్తిని రాజు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కబడ్డి కోచ్ కోసం దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-కందనూలు
తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ వారి ఆదేశానుసారం స్పోర్ట్స్ అథారిటి అఫ్ ఇండియా వారు నాగర్‌కర్నూల్ జిల్లాలో ఖేలో ఇండియాలో భాగంగా కల్వకుర్తి మిని స్టేడియంలో ఖేలో ఇండియా కబడ్డి సెంటర్‌ను మంజూరు చేశారు. కావున నాగర్‌కర్నూల్ జిల్లాలో ఆసక్తి, అర్హత కలిగిన కబడ్డి క్రీడాకారులు ఈ నెల 20 లోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా యువజన, క్రీడల అధికారి సీతారాం శనివారం తెలిపారు. దరఖాస్తుదారుల వయస్సు 40 ఏండ్ల లోపు ఉండి, అంతర్జాతీయ కాంపిటీషన్ / రికగనైజ్డ్ ఎన్ఎస్ఎఫ్ / అసోసియేషన్ లేదా సీనియర్ నేషనల్ / మెడల్ విన్నర్ ఖేలో ఇండియా గేమ్స్ లేదా మెడల్ విన్నర్ ఆల్ ఇండియా యూనివర్సిటి లేదా సీనియర్ నేషనల్ పాస్ట్ ఛాంపియన్ షిప్ / ఖేలో ఇండియా గేమ్స్ నందు పాల్గొని ఉండాలని తెలిపారు. దరఖాస్తుదారులు తమ దరఖాస్తుతో పాటు స్పోర్ట్స్ సర్టిఫికెట్లు జిరాక్స్ కాపీలతో స్వయంగా జిల్లా యువజన, క్రీడల అధికారి కార్యాలయం, రూమ్ నెం. జి-1, ఐటిసి బిల్డింగ్, కలెక్టరేట్ బిల్డింగ్, నాగర్‌కర్నూల్ జిల్లాలో ఇవ్వగలరని కోరారు.

టైగర్ రిజర్వ్ ఫారెస్ట్‌లో చిరుత మృత్యువాత

- దహనం చేసిన ఫారెస్ట్ అధికారులు



నవతెలంగాణ-అచ్చంపేట
అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ ఏరియాలో చిరుత పులి మృతి చెందింది. ఫారెస్ట్ అధికారులు ఖననం చేశారు. దోమల పెంట ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ గురుప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం ఉదయం 7గంటల సమయంలో ఒక చిరుత పులి రోడ్డుపైన చనిపోయినదని స్థానికులు అటవీశాఖ అధికారులకు సమాచారమిచ్చారు. అటవీశాఖ అధికారులు శ్రీశైలం డ్యాం సమీపంలో ఉన్న రహదారి ప్రహరీ గోడ పక్కన చూడగా ఒక సుమారు 8 నెలల మగ చిరుత పులి చనిపోయి ఉన్నది. ఇట్టి చిరుత పులిని అటవీశాఖ అధికారులు ముందుగా ఏదైనా వాహనం ఢీకొన్నదని అనుమానించినారు. కానీ చిరుతపులిని పూర్తిగా పరిశీలించి చిరుత పులి శరీరం పైన మెడ భాగం పైన గోళ్ళ యొక్క ఆనవాళ్లు గమనించినారు. ఇట్టి చిరుత పులి వేరే ఇతర అడవి జంతువుతో పోరాడి చనిపోయినట్లు నిర్ధారించినారు. చిరుత పులి యొక్క గోర్లను, దంతాలను పరిశీలించగా ఏ విధమైన నష్టం జరగలేదు. తదుపరి వెటర్నరీ డాక్టర్‌ను సంప్రదించి ఇట్టి చిరుత పులిని పోస్టుమార్టం జరిపించగా, వెటర్నరీ డాక్టర్ పోస్టుమార్టం రిపోర్ట్ ప్రకారం ఇట్టి చిరుత పులి ఇతర జంతువులతో పోరాడి చనిపోయినట్లు నిర్ధారించారు. అటవీశాఖ అధికారులు ఇట్టి చిరుతపులి యొక్క కళేబరాన్ని దహనం చేశారు. కార్యక్రమంలో సుశాంత్ ఐఎఫ్ఎస్, గురుప్రసాద్ ఎఫ్ఆర్‌వో దోమలపెంట, డాక్టర్ అనిల్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్, దోమలపెంట రేంజ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నాగవరం బాల్‌రాంకు జీవన సాఫల్య పురస్కారం

నవతెలంగాణ-కందనూలు
ఈనెల 19న బుధవారం తెలంగాణ సారస్వత పరిషత్ తిలక్ రోడ్ ఆబిడ్స్ హైదరాబాద్‌లో చింతలపల్లి నిర్మలాదేవి నారాయణరావు జీవన సాఫల్య పురస్కారం 2024ను వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన కవి, రచయిత నాగవరం బాల్ రాంకు ఇస్తున్నట్లు సీఎస్ఆర్ విద్యాసంస్థల అధినేత సి.భాస్కర రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవసాయ శాఖ మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి రచించిన 'మనకల నిజం' పుస్తకావిష్కరణ ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రొ.ఘంటా చక్రపాణి, ఒబేదుల్లా కొత్వాల్, గౌరవ అతిథులుగా జుర్రు చెన్నయ్య, డి.కిషన్ రావులు ప్రసంగిస్తారని, కవులు కళాకారులు మిత్రులు సాహితీ బంధువులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

శ్రీహరి పుట్టినరోజు వేడుకల్లో ఎమ్మెల్యే



ఉప్పునుంతల : మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో అధ్యక్షులు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సమక్షంలో మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ వెల్టూరు గ్రామ యువ నాయకుడు తైలి శ్రీహరి పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షు లు కట్ట, అనంత రెడ్డి, ఎంపీపీ అరుణ నరసింహా రెడ్డి, జడ్పీటీసీ అనంత ప్రతాప్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు రత్లావత్ కృష్ణ, మండల ఇన్‌ఛార్జి శేఖర్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గోవిందు సింగ్, సింగిల్ విండో డైరెక్టర్ ఆలూరి శ్రీనివాసులు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్రీను, కురుమూర్తి, గిరి, భాస్కర్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు విద్యలో రాణించాలి : ఎంపీపీ



నవతెలంగాణ - తెలకపల్లి
ప్రభుత్వం అందించే సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు విద్యలో రాణించాలని ఎంపీపీ కొమ్ము మధు అన్నారు. శనివారం మండల పరిధిలోని గడ్డంపల్లి గ్రామంలోని మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, దుస్తులు(యూనిఫామ్స్) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఎన్నో రకాల సదుపాయాలను అందిస్తున్నదని వాటిని వినియోగించుకొని అత్యుత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ రెడ్డి, అమ్మఆదర్శ కమిటీ చైర్మన్ మరియు మహిళా సంఘం అధ్యక్షురాలు కొమ్ము సునీత,పంచాయతీకార్యదర్శి శ్రీకాంత్, వివో జగదీశ్వర్, కారోబార్ నారాయణ, గ్రామస్తులు కృష్ణారావు, హనుమంత్ రెడ్డి, వెంకటస్వామి, చంద్రయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అక్రమంగా మట్టి తరలింపు

- పట్టించుకోని అధికారులు
- మండల ఎమ్మార్వో ఆఫీసుకు కూత వేటు దూరంలో లోడింగ్ అన్ లోడింగ్

నవతెలంగాణ-ఉప్పునుంతల
మండల కేంద్రంలోని పోల్కం చెరువు నుండి జేసీబీ, ట్రాక్టర్ల సహాయంతో పట్టపగలు రోడ్డుపక్కల ఉన్న కమర్షియల్ పనులకు మట్టిని తరలిస్తూ లెవలింగ్ పనులు కొనసాగిస్తూ శనివారం ఇష్టానుసారంగా మట్టిని సొమ్ము చేసుకుంటున్నారు. ఇరిగేషన్ అధికారుల నుంచి రెవెన్యూ అధికారుల నుండి ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి అక్రమ రవాణా కొనసాగిస్తున్నారు. మండల కేంద్రంలో ఇలా మట్టి అక్రమ రవాణా కొనసాగిస్తున్న అధికారుల కండ్ల ముందటే కనిపిస్తున్న చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. చెరువు కట్టలు చెరువులోని మట్టి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయవలసిన ప్రభుత్వం అధికారులు మౌనం పాటిస్తున్నారు. ఇదే ఆసరాగా చేసుకొని అక్రమ మట్టిని దర్జాగా తరలిస్తున్న అక్రమార్కులపై చర్యలు తీసుకోకుండా సంబంధిత శాఖ అధికారులు వీరికి సహకరిస్తున్నారు. మండల కేంద్రంలో ఇలా ఉంటే మారుమూల ప్రాంత గ్రామాలలో ప్రభుత్వ చెరువులను, గుట్టలను కాపాడేది ఎవరని పలువురు చర్చించుకుంటున్నారు.





ఎంపీడీవోని అడగండి ఉపాధి హామీ పనులు ఉండవచ్చు..

చెరువులో కూడిక తీస్తే ఇరిగేషన్ అధికారిని అడగండి, మేము ఎవరికీ పర్మిషన్ ఇవ్వలేదు. వ్యవసాయ రైతులు పంట పొలాలకు వాడుకుంటే ట్రాక్టర్లు పెట్టి వాడుకుంటారు.

- ఉప్పునుంతల మండల ఎమ్మార్వో, శ్రీకాంత్

చెరువుల మట్టి మాకు ఎలాంటి సంబంధం ఉండదు..

రెవెన్యూ, ఇరిగేషన్‌కి అనుమతులు ఇవ్వాలంటే వారికే ఉంటుంది. మేము ఉపాధి హామీ పనులు చేపట్టినట్లయితే జేసీబీ యంత్రంతో పనులు చెయ్యం ఉపాధి కూలీలతో పనులు కొనసాగిస్తాం. చెరువు దగ్గరలో ఇప్పుడైతే ఎలాంటి పనులు జరగట్లేదు. మా నుంచి ఎలాంటి అనుమతులు ఉండవు.

- బాలచంద్ర సుజాన్, అడిషనల్ ఇన్‌ఛార్జి ఎంపీడీవో, ఉప్పునుంతల

వండ్రు మట్టిని వ్యవసాయ పొలాలకు వాడుకోవచ్చు..

కమర్షియల్ గా ఇండ్లకు, గ్రామంలో ఇండ్ల మధ్యన లేవలింగ్ కొరకు సొంత పనులకు వాడుకోవద్దు మా నుంచి చెరువులోని మట్టి తరలించడానికి ఎవ్వరికి పర్మిషన్ ఇవ్వలేదు. కమర్షియల్ గా వాడకానికి మట్టి తరలించినట్లు నిర్ధారణ రుజువైతే రెవెన్యూ, పోలీసుల సహకారంతో జెసిబి, ట్రాక్టర్లు తరలిస్తున్న వాహనాలపై కేసులు చేపిస్తాం.

- ఇరిగేషన్ ఏఈ, సందీప్

కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పనులు వేగవంతం చేయండి

- ఇరిగేషన్ అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే కసిరెడ్డి
- కృష్ణా జలాలు రాకముందే పనులు పూర్తి చేయాలి



నవతెలంగాణ-కల్వకుర్తి
గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పనులు వేగవంతం చేయాలని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో శనివారం ఇరిగేషన్ శాఖ అధికారులతో ఆయన కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన కాలువల నిర్మాణం ఎక్కడెక్కడ పెండింగ్ ఉంది. ఏఏ పనులు చేపట్టాలనే అంశంపై అధికారులతో మాట్లాడి వివరాలు సేకరించారు. అనంతరం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ కృష్ణా జలాలు రాకముందే పెండింగ్ పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. చివరి ఆయకట్టు వరకు కృష్ణా జలాలు తరలించేందుకు ప్రతి అధికారి కష్టపడి పనిచేయాలని సూచించామని చెప్పారు. 2018కి ముందు జరిగిన పనులు ఇప్పుడు ఉన్నాయని ఆ తర్వాత ఈ పథకం పనులలో ఎలాంటి పురోగతి కనిపించడం లేదన్నారు. గత ప్రభుత్వం కల్వకుర్తి ఎత్తిపోతల పథకాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేయడం వల్ల రైతులకు తీరని అన్యాయం జరిగిందని చెప్పారు. నా ప్రయత్నం వల్ల భూములు కోల్పోయిన పలువురు రైతులకు నష్టపరిహారం అందిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. డి 72, డి 82 కాల్వల పనులను వెంటనే పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన చెప్పారు. భూములు కోల్పోయిన రైతులకు ఇప్పటివరకు 19 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయించడం జరిగిందని, మరి కొంతమంది రైతులకు డబ్బులు చెల్లించాల్సి ఉందన్నారు. ప్రధాన కాలువల వద్ద ఏమైనా మైనర్ రిపేర్ పనులు ఉంటే వాటిని నెల రోజుల్లోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించామని చెప్పారు. మాడుగుల, ఆమనగల్లు మండలాలలోని భూములు కోల్పోయిన రైతులకు రంగారెడ్డి జిల్లా అధికారులు నిధులు చెల్లించాల్సి ఉందని, ఈ విషయాన్ని ఇప్పటికే అధికారుల దృష్టికి తీసుకుపోవడం జరిగిందని చెప్పారు. గత పాలకుల మాదిరిగా కాకుండా చెప్పిన మాట ప్రకారం పనిచేసి రైతులకు మేలు చేస్తామన్నారు.

కల్వకుర్తికి స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ

కల్వకుర్తి నియోజకవర్గానికి స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ మంజూరు అయినట్లు స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీని మంజూరు చేసినందుకు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గంలో అందరికీ అందుబా టులో ఉండే విధంగా 100 ఎకరాల భూసేకరణ చేయాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. విలేకరుల సమావేశంలో నాగర్‌కర్నూల్ జడ్పీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, మాజీ జడ్పీటీసీ అశోక్ రెడ్డి తదితరులున్నారు.



కార్మికులకు ఉపాధి కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

నవతెలంగాణ-అచ్చంపేట
అన్ని రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు ఉపాధి కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. శనివారం పట్టణంలోని డాక్టర్ బీఆర్.అంబేద్కర్ ప్రజా భవన్‌లో ఐఎన్‌టీయూసీ ఫెడరేషన్ కార్మికుల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వంశీకృష్ణ పాల్గొని మాట్లాడారు నాగర్‌కర్నూల్ జిల్లాలో ఐఎన్‌టీయూసీ బలోపేతం చేయాలని కార్మిక సంఘం నాయకులకు సూచించారు. ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బుద్ధారం మురహరి మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసం ఐఎన్‌టీయూసీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా కార్మిక బాట నిర్వహిస్తామన్నారు. నల్లమల్ల ప్రాంతం అచ్చంపేట నియోజకవర్గంలో 120 గ్రామ పంచాయతీల పరిధిలో ప్రతి గ్రామపంచాయతీలో 11మందితో ఐఎన్‌టీయూసీ గ్రామ కమిటీ ఏర్పాటు చేస్తామన్నారు. 6 నెలలలో 12వేల మంది కార్మికులతో నూతన కార్మిక కమిటీలు వేస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సాయిబాబు, పర్వతాలు, జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, తాలూకా అధ్యక్షులు మహబూబ్ అలీ, టౌన్ అధ్యక్షులు గౌస్ పాషా తదితరులు ఉన్నారు.

నాటుసారా స్థావరాలపై ఆకస్మిక దాడులు

- 15 లీటర్ల నాటుసారా స్వాధీనం
- 600 లీటర్ల బెల్లం పాకం ధ్వంసం



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి
మండల పరిధిలోని మారేడు దిన్నె తండా, చంద్రబండ తండాలలో శని వారం ఎక్సైజ్ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించి, 15 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకొని, 600 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసినట్లు కొల్లాపూర్ ఎక్సైజ్ బి.నాగిరెడ్డి శనివారం తెలిపారు. అలాగే మారేడుదిన్నే తండాలోని ఇద్దరి పై కేసులు నమోదు చేసి తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటు సారాయి తయారు చేసినా, రవాణా చేసినా, అమ్మినా, బైండోవర్ చేసి ఒక లక్ష రూపాయల జరిమానా లేదా ఒక సంవత్సరం జైలు శిక్ష విధించటం జరుగుతుందని, అందుకోసం సారా తయారిని మానుకొని గౌరవంగా బ్రతకడానికి వేరే మార్గాలను ఎన్ను కోవాలని ఆయన సూచించారు. దాడులలో కొల్లాపూర్ సీఐ బి. నాగిరెడ్డి, డీఎఫ్‌ట సీఐ కళ్యాణ్, తెల్కపల్లి సీఐ రమణయ్య, ఎస్సై అరుణ, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య విద్యార్థుల ట్రెడిషనల్ ఫ్రెషర్స్ డే



నవతెలంగాణ-కందనూలు
నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళశాలలో నిర్వహించిన ట్రెడిషనల్ ఫ్రెషర్స్ డే శనివారం కళాశాలలో నిర్వహించారు. ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు శుభాభినందనాలు తెలిపారు. ప్రభుత్వం నుండి ఎలాంటి సహకారం అయినా అందిస్తామన్నారు. విద్యార్థులు వైద్య విద్యలో మంచి మార్కులు సాధించి జిల్లాకు మంచి పేరు తేవాలన్నారు. కార్యక్రమంలో పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణ రావు, ఎమ్మెల్సీ కుచకుల్లా దామోదర్ రెడ్డి, కలెక్టర్ ఉదయ్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

దేవాలయ భూమి టెండర్ మళ్లీ వేయాలి

- గుట్టుగా వేసిన టెండర్‌ను రద్దు చేయాలని తహసిల్దార్‌కు ఫిర్యాదు



నవతెలంగాణ - ఊరుకొండ
మండల పరిధిలోని ఊరుకొండపేట శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి దేవాలయానికి చెందిన భూమి టెండర్‌ను ఎవరికి సమాచారం ఇవ్వకుండా గుట్టుచప్పుడు కాకుండా టెండర్ వేసి వారికి నచ్చినట్లుగా వ్యవహరిస్తున్నారని ఊరుకొండ, ముచ్చర్లపల్లి గ్రామాలకు చెందిన పలువురు నాయకులు పూర్తి సమాచారంతో తహసిల్దార్ చెన్నకిష్టన్నకు శనివారం ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో మండల కేంద్రంలోని గ్రామపంచాయతీకి ఎలాంటి నోటీసుల ద్వారా సమాచారం అందజేయలేదని గ్రామపంచాయతీ కార్యదర్శి మోతిలాల్ ఇచ్చిన సమాచారాన్ని ఫిర్యాదుతోపాటు తహసిల్దార్‌కు అందజేశారు. గుట్టుచప్పుడు కాకుండా వేస్ట్ టెండర్లు రద్దుచేసి.. ఊరుకొండ శివారులోని సర్వే నెంబర్లు 396, 398 లో గల దేవాలయ భూమికి మళ్లీ టెండర్లు వేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు వంగ సంతోష్ రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కంఠం విజయుడు, మాజీ ఉపసర్పంచ్ యాదయ్య, టీజేఎస్ ఆలకుంట శంకర్, నాయకులు శ్రీకాంత్ రెడ్డి, దార బంగారయ్య, పోలే చందు, తదితరులు ఉన్నారు.

మున్సిపల్ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శీనివాసులు
- నూతన పీఆర్సీలో భాగంగా కనీస వేతనం రూ.26వేలు నిర్ణయించాలి



నవతెలంగాణ-కందనూలు
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికులను, మున్సిపాలిటీల్లో కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఎన్ఎంఆర్ ఫిక్స్ డే పై తదితర పద్ధతులలో పనిచేస్తున్న కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని కనీస వేతనం రూ.26వేలు అమలు చేయాలని నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం మున్సిపల్ కమిషనర్ నరేష్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు మాట్లాడుతూ పట్టణాలలో నగరాలలో ప్రజల కోసం నిరంతరం శ్రమ చేస్తున్న మున్సిపల్ సిబ్బంది వివక్షత గురవుతున్నారని, వారికి వేతనాలు అమలు చేయడంలో తరతమ బేధాలు చూపిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 68 విడుదల చేసి కేటగిరీల వారీగా వేతనాలను రూ.15,600, 19,600, 22,750 నిర్ణయించింది. ఆర్థిక శాఖ విడుదల చేసిన గవర్నమెంట్ ఆర్డర్ల ప్రకారం కేటగిరీల వారిగా వేతనాలు అమలు చేయకుండా జీవో నెంబర్ 4 తీసుకొచ్చి కార్మికులకు గుండు గుత్తగా ఒకే వేతనాన్ని అమలు చేస్తూ కార్మికుల శ్రమను దోచుకుంటున్నారన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఎన్నో ఉద్యమాలు నిర్వహించిన మున్సిపల్ కార్మికులు కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మా బ్రతుకులు మారుతాయని ఆశపడ్డ కార్మికులకు నిరాశ మిగిలిందన్నారు. పక్కన ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రూ.21వేలు అమలు చేస్తున్న తెలంగాణ ధనిక రాష్ట్రంలో మాత్రం కేవలం రూ.16,500 వేతనం ఇస్తూ కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని ఆయన మండిపడ్డారు. అందులో భాగంగా మున్సిపల్ శానిటేషన్ సిబ్బందిని ప్రైవేటు ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగించి ప్రభుత్వం చేతులు దులుపుకోవాలని చూస్తుందన్నారు. ఇప్పటికైనా ఉత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు అమలు చేసి కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిలరామయ్య, కార్మికులు కురుమయ్య, పరశురాములు, వెంకటయ్య, బంగారి కృష్ణ, బంగారి కృష్ణ, బాలస్వామి, వెంకటయ్య, ఎల్లమ్మ, లక్ష్మీదేవి, కృష్ణమ్మ, భారతమ్మ, కృష్ణవేణి, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

ఉరి వేసుకుని కార్మికుడి ఆత్మహత్య

- అనాధలైన భార్య, ముగ్గురు పిల్లలు
- అప్పుల బాధతోనే ఆత్మహత్య : కుటుంబీకులు
- పొట్టకూటి కోసం వచ్చి ప్రాణాలు తీసుకున్న కార్మికుడు



నవతెలంగాణ - ఊరుకొండ
బీహార్ రాష్ట్రం నుండి పొట్టకూటి కోసం తెలంగాణ రాష్ట్రానికి వచ్చి అప్పుల బాధతో ఓ కార్మికుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఊరుకొండ మండల పరిధిలోని సూర్యలత స్పిన్నింగ్ మిల్(కొత్త కాటన్ మిల్)లో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది.. ఇంటికి పెద్దదిక్కుగా ఉన్న సతీష్‌కుమార్ సింగ్ ఆత్మహత్యకు పాల్పడడంతో అతని భార్య, ముగ్గురు పిల్లలు అనాధలయ్యారని తోటి కార్మికులు వాపోయారు. ఊరుకొండ ఎస్సై వీరబాబు తెలిపిన వివరాల ప్రకారం.. బీహార్ రాష్ట్రంలోని పాట్నా జిల్లా మానేరు మండలంలోని హల్దీ చేప్రాల్ గ్రామానికి చెందిన సతీష్ కుమార్ సింగ్(36) గత 20 నెలల క్రితం జీవనోపాధి కోసం సూర్యలత స్పిన్నింగ్ మిల్లులో స్పిన్నింగ్ కార్మికుడిగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అతని తల్లి ప్రభావతిదేవి, తమ్ముడు శైలేష్ కుమార్ సింగ్‌లతోపాటు పనిచేస్తూ క్వార్టర్స్‌లోనే నివాసం ఉంటున్నాడని ఎస్సై తెలిపారు. శుక్రవారం సాయంత్రం కిరాణా షాప్ యజమాని భాస్కర్ క్వార్టర్స్ వద్దకు వచ్చి సతీష్ కుమార్ సింగ్‌ను తనకు ఇవ్వాల్సిన బాకీ డబ్బులు మొత్తం చెల్లించాలని కోరాడు. పక్కనే ఉన్న అతని తల్లి ప్రభావతి దేవి మనం బ్రతకడానికి వచ్చినప్పుడు డబ్బులు వృధా చేయకుండా.. అప్పులు చేయకుండా ఉండాలని మందలించింది. దీంతో సతీష్ కుమార్ సింగ్ తనకున్న అప్పుల బాధ తీవ్ర మనస్థాపానికి గురై శుక్రవారం రాత్రి తన రూమ్‌లో ఉన్న ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఆయన తెలిపారు. ఫుల్ నైట్ డ్యూటీ కోసం పిలవడానికి వెళ్ళిన సెక్యూరిటీ వాచ్‌మెన్ నేనా రామ్ ఎన్నిసార్లు తలుపు తట్టిన తలుపు తీగ పోవడంతో అనుమానం వచ్చిన నేనా రామ్ కిటికీలు తెరిచి చూడగా సతీష్ కుమార్ సింగ్ తన రూమ్‌లోని ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు గమనించిన వాచ్‌మెన్ అతని తల్లి ప్రభావతి దేవికి, తమ్ముడు శైలేష్ కుమార్ సింగ్‌లకు సమాచారం అందించాడని.. తలుపులు విరగొట్టి రూమ్‌లోకి వెళ్లి చూసి సతీష్ కుమార్ సింగ్‌ను అక్కడి నుండి కల్వకుర్తి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా డాక్టర్లు అతను చనిపోయినట్లు నిర్ధారించారని ఎస్సై పేర్కొన్నారు. తమ్ముడు శైలేష్ కుమార్ సింగ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అందజేసినట్లు తెలిపారు. ఆస్పత్రి వద్ద ఏఎస్ఐ ఇస్మాయిల్, సూర్యలత స్పిన్నింగ్ మిల్ పీఓ రామానుజన్ రెడ్డి, ప్రొడక్షన్ మేనేజర్ ఉదయ్‌కుమార్ యాదవ్, పోలీస్ సిబ్బంది తిరుపతయ్య, కృష్ణ, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

పేదలందరికీ ఇళ్ల స్థలాలను, సాగు భూములను పంచాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వి.పర్వతాలు

నవతెలంగాణ-పెంట్లవెల్లి
పేదలందరికీ ఇళ్ల స్థలాలు, సాగు భూములను పంచాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో శనివారం సీపీఐ(ఎం) శిక్షణ తరగతులు సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఈశ్వర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెంట్లవెల్లి మండల కేంద్రంలో సర్వేనెంబర్ 22, 27లో ఉన్న 14 ఎకరాల 36 గుంటల భూమిని, 442లో ఉన్న 62 ఎకరాల సాగు భూమిని పేదలందరికీ పంచాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దాదాపు 20ఏండ్ల క్రితం రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల స్థలాల కోసం కొనుగోలు చేసి పంపిణీ చేయలేకపోవడంతో 2023లో ప్రజాసంఘాల పోరాట ఐక్యవేదిక ఆధ్వర్యంలో పేదలందరినీ సమీకరించి పెద్ద ఎత్తున 2 నెలలపాటు ఆందోళన పోరాటాలు నిర్వహించారు. ప్రభుత్వం స్పందించకపోతే పేదలందరినీ సమీకరించి భూ పోరాటాలు నిర్వహి స్తామన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు హనుమంతు, ఎల్ల గౌడ్, శ్రీనివాసులు, డి.రవి, తిమ్మస్వామి, గోపాలు, నాయకులు పి.రాజు, గోవిందమ్మ వెంకటమ్మ, మైమూద్, శాలమ్మ, పెంటయ్య, గోవిందు, లక్ష్మయ్య, ఆదిలక్ష్మి, ఎల్లయ్య ఉన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
గద్వాల - నారాయణపేట
ఆదివారం | జూన్ 16, 2024 | www.navatelangana.com

పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు



నవతెలంగాణ - అయిజ

అయిజ ప్రాంతంలో ఉన్నటువంటి ప్రైవేట్, పాఠశాలలో పాఠ్యపుస్తకాలు నోట్‌బుక్స్ స్కూల్ డ్రస్సు అమ్ముతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి.హరీష్, యూ.శ్రీనివాసులు మాట్లాడుతూ మండల విద్యాశాఖ అధికారులు స్కూళ్లలో పాఠ్య పుస్తకాలు నోట్ బుక్స్ యూనిఫార్మ్ అమ్మకూడదని ఉత్తర్వులు జారీచేసిన ప్రైవేట్ యాజమాన్యాలు పట్టించుకోకుండా ఎంఆర్‌పీ రేట్ల కంటే ఎక్కువగా వసూలు చేస్తూ విచ్చలవిడిగా అమ్ముతున్నారు. మండల కేంద్రంలోని అనుమతి లేకుండా నిర్వహిస్తున్న కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలలను సీజ్ చేయాలని మండలంలోని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తు, అనుమతి లేకుండా నిర్వహిస్తున్న వాటిపై చర్యలు తీసుకోకుండా విద్యాధికారులు చోద్యం చూస్తున్నారన్నారు. పాఠశాలలో నర్సరీ నుండే వేలకు వేలు ఫీజులు పెంచుతూ తల్లి దండ్రులను ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. విద్యా అంగట్లో వ్యాపారంగా చేస్తున్నారని ధ్వజమెత్తారు. అడ్మిషన్ ఫీజ్, పుస్తకాలు, యూనిఫాం పేర మరో రకంగా దోపిడీకి పాల్పడుతున్నారన్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల ఫీజులు దోపిడిని అరికట్టి, అనుమతి లేకుండా నిర్వహిస్తున్న వాటిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

మెటీరియల్ సప్లై చేసేందుకు దరఖాస్తులు



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

2024-25 విద్యా సంవత్సరానికి గాను జిల్లాలోని మైనారిటీస్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలలకు అవసరమైన కిరాణం వస్తువులు, కూరగాయలు, పండ్లు, పాలు, గుడ్లు, చికెన్ సరఫరా చేయుటకు ఐడీఓసీలోని తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ అధికారి ప్రసాదరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సరుకులు సరఫరా చేసేందుకు నిర్దేశిత లైసెన్స్ పొంది, మూడు సంవత్సరాల సరఫరా అనుభవం కలిగిన వారై ఉండాలన్నారు. దరఖాస్తులను సీల్డ్ వేసిన అనంతరం ఈనెల 18 నుంచి 25 లోగా అందజేయాలన్నారు. ఈనెల 26న దరఖాస్తులను ఓపెన్ చేస్తామని, మరిన్ని వివరాలకు 7013032567 నెంబర్ లో సంప్రదించవచ్చని ఆయన పేర్కొన్నారు.

నిందితుడికి ఉరిశిక్ష విధించాలి

జోగులాంబ - గద్వాల జిల్లా



నిందితుడికి ఉరిశిక్ష విధించాలని ఎంఆర్‌పీఎస్ గట్టు మండల అధ్యక్షుడు బల్గెర ఏసన్న మాదిగ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ సమీపంలోని కాట్నాపల్లి రైస్ మిల్ వద్ద ఆరేళ్ల బాలిక సహస్ర అనే బాలికను అత్యాచారం హత్య చేసిన నిందితునికి ఉరిశిక్ష విధించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశంలో నిర్భయ లాంటి చట్టాలు వచ్చినా కూడా పసి పిల్లలపై, విద్యార్థులపై అత్యాచారాలు ఆగడం లేదని, అందుకు ప్రభుత్వం చట్టంపై పూర్తి అవగాహన ప్రజల్లో కల్పించాలని వారు అన్నారు. అలాగే కొత్తగూడెం జిల్లా మణుగూరులో 9 ఏళ్ల బాలికపై 40 ఏళ్ల వ్యక్తి లైంగిక దాడికి ప్రయత్నించాడని అతనిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని వారు అన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలి

- జడ్పీటీసీ శంషాద్ ఇస్మాయిల్



నవతెలంగాణ - అలంపూర్

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని జడ్పీటీసీ శంషాద్ ఇస్మాయిల్ అధికారులకు సూచించారు. శనివారం అలంపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బేగం అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ శంషాద్ ఇస్మాయిల్ మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున గ్రామాల్లో సీజనల్ వ్యాధుల రాకుండా, ప్రజలకు అవగాహన కల్పించాని, పారిశుధ్యంపై అవగాహన కల్పించాలన్నారు. అందుకు ముందస్తు ప్రణాళికలు ఏర్పాటు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జడ్పీటీసీ, ఎంపీటీసీల పదవీకాలం త్వరలో ముగియనుండడంతో జడ్పీటీసీ, ఎంపీటీసీలను ఎంపీడీవో అబ్దుల్ జబ్బర్, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పూలమాలలు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అనురాధ, సుల్తానాపురం ఎంపీటీసీ రజియా బేగం, లింగనవాయి ఎంపిటిసి జ్యోతి, బుక్కాపురం ఎంపీటీసీ రూపాదేవి, కో-ఆప్షన్ సభ్యులు ఇబ్రహీం, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మరికల్ ఎస్సైకి వినతిపత్రం

- అక్రమంగా తరలిస్తున్న గోవులను అడ్డుకుంటాం : బజరంగ్ దళ్



నవతెలంగాణ - మరికల్

మండల కేంద్రంలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఎస్సై మురళికి వినతిపత్రం అందజేశారు. విశ్వ ఇందు పరిషత్ ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ అక్రమంగా తరలిస్తున్న గోవులను అడ్డుకుంటామన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా అనేక గోవులను కబేళాలకు అక్రమంగా తరలిస్తున్నారు. కావున హిందువులు తల్లిగా భావించే గోమాతను కబేలాలకు తరలిస్తున్న వారిపై తగిన చర్యలు తీసుకొని గోవధపై హై కోర్టు ఇచ్చిన ఆదేశాలను గౌరవిస్తూ గోవధ చట్టాన్ని అమలు చేయాలని మరికల్ మండలం ఎస్సై మురళికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ రెడ్డి, బజరంగ్దళ్ అధ్యక్షులు కుమ్మరి రాజు, బజరంగ్దళ్ పట్టణ అధ్యక్షుడు కుసూరు రవి పాల్గొన్నారు.

'సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి'



నారాయణపేట : వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని నారాయణపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, పుర కౌన్సిలర్ ఎండీ.సలీం, వైద్య అధికారి డాక్టర్ నరసింహారావు సగరిలు అన్నారు. జిల్లా కేంద్రంలోని అర్బన్ హెల్త్ సెంటర్‌లో జాస్ జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పుర కౌన్సిలర్ ఎండీ.సలీం మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వ్యాధులు దరిచేరకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వ్యాధులకు కారణం అయ్యే ఇండ్ల మధ్య ఉన్న నిల్వనీరు ఉండకుండా చూసుకోవాలన్నారు. వైద్యాధికారి డాక్టర్ నరసింహారావు సగరి మాట్లాడుతూ వర్షాకాలంలో దోమకాటుతో పాటు ఈగల వల్ల వచ్చే ప్రాణాంతక వ్యాధులైన డెంగ్యూ, డయేరియా, మలేరియా, టైఫాయిడ్, జ్వరం తదితర వ్యాధులు సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రతతో పాటు, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. అర్బన్ హెల్త్ సెంటర్‌కు వచ్చే రోగులకు అన్ని రకాల చికిత్సలు అందిస్తామన్నారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫిజియో థెరపిస్ట్ డాక్టర్ వర్ష స్టాఫ్ నర్స్ శ్రీలత, రామేశ్వర్, నరేష్ పాల్గొన్నారు.

భారత్ మాల రైతాంగానికి నష్టపరిహాన్ని పెంచివ్వాలి : సీపీఐ(ఎం)



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

భారత్ మాల రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు రెండవ అవార్డు ప్రకారం ఆర్బిట్రేషన్ నష్టపరిహారం పెంచి ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి డిమాండ్ చేశారు. శనివారం వివిధ మండలాల నుంచి వచ్చిన బాధిత రైతులతో కలిసి కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో భారత్ మాల రోడ్డు నిర్మాణం కోసం ఆరు మండలాల పరిధిలో 19 గ్రామాల నుండి మొదటి విడతలో 774.514 ఎకరాలు, రెండవ విడతలో 32.530 ఎకరాల భూమిని సేకరించరన్నారు. రైతు జీవనాధారమైన భూమిని సేకరించేటప్పుడు అధికారులు బాధ్యతాయుతంగా, చట్టప్రకారం వ్యవహరించలేదని విమర్శించారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం అనుగుణంగా భూసేకరణ జరగలేదన్నారు. భూములు కోల్పోయిన రైతులకు భూమికి భూమి, భూమిని ఇచ్చేంత వరకు ప్రత్యామ్నాయ ఉపాధి ట్రైగర్ అనేక ప్రయోజనాలు బోసేకరణ చట్టంలో పొందుపరిచారన్నారు. అయితే జోగులాంబ గద్వాల జిల్లాలో భూసేకరణ సందర్భంగా అధికారులు రైతులను భయభ్రాంతులకు గురిచేసి భూసేకరణ చేయడం అన్యాయమన్నారు. మొదటి విడతలో సేకరించిన భూమికి మెట్ట పొలానికి ఎకరాకు రూ.4లక్షల 82వేలు, తరి పొలానికి ఏకారానికి రూ.7లక్షల 16వేలు ఇచ్చారని, రెండవ విడతలో సేకరించిన భూమికి మెట్ట పొలానికి రూ.11లక్షల 80వేలు, తరి పొలానికి రూ.19లక్షల 600 ఇచ్చారన్నారు. కేవలం 9 నెలల కాలంలోనే నష్టపరిహారంలో ఒకే రైతుకు మెట్ట పొలానికి రూ.6లక్షల 98వేల తేడాతో పరిహారం ఏ విధంగా ఇస్తారని ప్రశ్నించారు. నష్టపరిహారం ఇచ్చే విధానంలో కూడా ఒక్కో రాష్ట్రంలో ఒక్కో జిల్లాలో ఒక్కో విధంగా అధికార యంత్రాంగం వ్యవహరించడం సరైనది కాదన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎకరానికి రూ.14 లక్షలు మొదటి విడతలో ఇస్తే, ఖమ్మం జిల్లాలో 30లక్షలు ఇచ్చారని, భారత్ మాల రహదారి నిర్మాణం భారతదేశంలో జరుగుతుందని వేరే వేరే దేశాలలో జరగడంలేదని అలాంటప్పుడు రైతులందరికీ ఒకే విధమైన పరిహారం ఇవ్వకుండా ఎందుకు వ్యత్యాసాలు చూపుతున్నారని ప్రశ్నించారు. కావున భూములు కోల్పోయిన రైతులందరికీ రెండవ విడత పరిహారం మాదిరిగా పెంచి ఇవ్వాలని దానిపై అదనంగా 50శాతం పరిహారం పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే రైతుల బావులకు బోర్లకు పైప్‌లైన్‌లకు, చెట్లకు కూడా చాలా మంది రైతులకు పరిహారం ఇవ్వలేదని వాటికి కూడా పరిహారాన్ని అందజేయాలని డిమాండ్ చేశారు. భారత్ మాల రహదారి నిర్మాణంలో బ్రిడ్జిలు నిర్మాణం చేసే క్రమంలో ఎత్తు పెంచకుండా తక్కువ ఎత్తులో బ్రిడ్జిలు నిర్మాణం చేపట్టడం వల్ల రైతుల రాకపోకలకు వారి వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు తీవ్ర ఆటంకం ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ప్రస్తుతం ఉన్న బ్రిడ్జిల హైట్‌ను పెంచి రైతుల రవాణాకు వీలుగా బ్రిడ్జిలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. భారత్ మాల రహదారి నిర్మాణం జరుగుతున్న పరిసర ప్రాంతాల్లో పంటలు తీవ్ర కాలుష్యం బారిన పడుతున్నాయని, ఆ పంటలకు కూడా నష్టపరిహారాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. భారత్ మాల రహదారి బాధిత రైతులకు నష్టపరిహారాన్ని పెంచేంతవరకు సీపీఐ(ఎం) వారికి అండగా ఉండి పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జీకే.ఈదన్నా, మల్లేష్, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు వి.వి.నరసింహ, ఉప్పేర్, నరసింహ, రైతులు లక్ష్మీకాంత రెడ్డి, రాజిరెడ్డి, కిష్టన్న, పెదనారాయణ, పరశురాముడు, తిమ్మప్ప, అనంతరెడ్డి, జమ్మన్న, ఎం.రాజు, నగేష్, చిన్న పరమేష్, పెద్ద నరసింహులు, తాయప్ప, వెంకటన్న పాల్గొన్నారు.

ప్రైవేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోండి



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రైవేటు విద్య సంస్థలలో పాఠ్యపుస్తకాలు, యూనిపామ్, షూ, నోట్ బుక్స్, స్టేషనరి, నిషేదించాలి. అట్టి అమ్ముతున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని పీటీఎస్‌యూ ఆధ్వర్యంలో ఐజ ఎంఈఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. పీటీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు హలీం పాష మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలను ఉల్లంగిస్తూ ప్రైవేటు విద్య సంస్థల్లో యూనిఫామ్, షూ, నోట్‌బుక్స్, స్టేషనరీ అమ్ముతున్న పాఠశాలపై చర్యలు తీసుకోవాలని అయిజ మండల కేంద్రంలో కొనసాగుతున్న చిన్న, పెద్ద ప్రయివేటు పాఠశాలలో యూనిఫామ్స్, షూ, నోట్‌బుక్స్, స్టేషనరీ వంటి వాటిని అమ్మవద్దని గతంలో ప్రభుత్వం జీఓ 1 లను విడుదల చేసిన కూడా వాటిని పట్టించు కోకుండా యాజమాన్యలు పేద విద్యార్థుల నుండి అధిక ధరలకు అమ్ముతూ డబ్బులు వసూలు చేస్తూ, అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యను ఒక వ్యాపారంగా చేస్తున్నారు. అలాగే ఫీజుల విషయంలో అధిక ఫీజులు వసూలు చేయడం జరుగుతున్నది. అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యను ఒక వ్యాపారంగా చేస్తు పేద మధ్యతరగతి వారు పోతున్నారన్నారు. మధ్య తరగతి వారు చదువుకోలేక పోతున్నారన్నారు. కావున ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా యూనిఫామ్స్, నోట్‌బుక్స్, షూ, స్టేషనరీ వంటి వాటిని అమ్ముతున్న పాఠశాల తనిఖీలు చేసి చర్యలు తీసుకోవలన్నారు. నిబంధనలు పాటించకుండా యూనిఫార్మ్, బుక్స్ స్టేషనరీ వాటిని అమ్ముతున్న పాఠశాలలో తనిఖీలు చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో హాలింపాషా, దినకర్, సునీల్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



మీసేవ సర్వీస్‌ల సాంకేతిక సమస్యలపై సమీక్ష సమావేశం

నవతెలంగాణ-నారాయణపేట

నారాయణపేట జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో శనివారం మీసేవ నిర్వాహకులకు, పల్లె సమగ్ర సేవ నిర్వాహకులకు మీసేవ సర్వీస్‌లలో వచ్చే సాంకేతిక సమస్యలపై ఏవో నర్సింగ్ రావ్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మేనేజరు ఈడీఎం విజయ్ కుమార్ మాట్లాడుతూ వచ్చేనెల నుండి క్యూఆర్ స్కాన్ ద్వారా స్కాన్ చేసే పేమెంట్ చేసే విధంగా సర్వీసులు అప్‌డేట్ అవుతున్నాయని తెలిపారు. మీసేవ సాంకేతిక సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని నివృత్తి చేశారు. మీసేవ సర్వీస్లపై అధిక రుసుములు వసూలు చేస్తే ఆ మీసేవ నిర్వాహకులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. రానున్న రోజులలో ప్రభుత్వ కార్యాలయాలలో పల్లె సమగ్ర సేవలు మళ్లీ అందుబాటులోకి వస్తాయన్నారు. మీ సేవ కేంద్రాల్లో నిర్వాహకులు నిబంధనల ప్రకారం నడుచుకోవాలని సూచించారు. ధరణి కో-ఆర్డినేటర్ రాకేష్ మాట్లాడుతూ భూముల సమస్యలపై ధరణిలో ఏ విధంగా దరఖాస్తు చేసుకోవాలనే విషయాన్ని క్లుప్తంగా వివరించారు. దరఖాస్తులను ఇప్పుడు తహసిల్దార్, ఆర్డీఓ అప్రూవ్ చేసిన తర్వాత కలెక్టర్ వద్దకు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో, ధరణి కో-ఆర్డినేటర్ రాకేష్, మీసేవ డీఎం రామ్మోహన్, మీసేవ నిర్వాహకులు, సమగ్ర సేవా కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ గల విద్యార్థులకు చేయుత

- అవార్డు గ్రహీత డాక్టర్ సి.లక్ష్మీ నారాయణ



నవతెలంగాణ-మక్తల్

ప్రతి వ్యక్తిలోని దైవత్వాన్ని మేలు కొలుపుటకు, పుట్టపర్తి సాయిబాబా చూపిన మార్గంలో పయనిస్తూ, ఆధ్యాత్మిక తత్వమును బోధిస్తూ, ప్రతి మనిషిలోను చైతన్యం కల్గిస్తు, ఏన్నోన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తు, ఎంతో మంది జీవితాలలో వెలుగులు నింపుతూ సమసమాజ నిర్మాణంలో తనవంతు పాత్ర పోషిస్తున్న మక్తల్ పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త డా.లక్ష్మీ నారాయణ (సాయిరాం) సేవలకు గుర్తుగా ప్రఖ్యాత ఉత్తర భారతదేశ స్వచ్ఛంద సంస్థ మై ఇండియా- మై ప్రైడ్ వారు హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డును, ప్రశంస పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత డాక్టర్ సి.లక్ష్మీనారాయణ(సాయిరాం) మాట్లాడుతూ భగవాన్ సత్య సాయిబాబా ఆశీస్సులతో నా శాయాశక్తుల ఆపదలో ఉన్న వారిని ఆదుకున్నానని, ఎన్నో సామాజిక కార్యక్రమాలను నిర్వహించానని, ఆ భగవంతుని ఆశీర్వాదంతో ప్రతిభగల ఎందరో విద్యార్థులకు పై చదువులకు కావలసిన చేయూతను అందించానన్నారు. ప్రతి వేసవిలో భగవాన్ సత్యసాయి చలి వేంద్రాన్ని ఏర్పాటు చేసి, సేవా కార్యక్రమాలు చేశానని ఇలాంటి కార్యక్రమాలన్నీ నాకు ఎంతో శక్తిని, ఉత్సాహాన్ని, ఆనందాన్ని, కలిగిస్తాయని భగవాన్ సత్యసాయి ఆశీస్సులు ఉన్నన్ని రోజులు సేవా కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తానన్నారు. మక్తల్ పట్టణం నుండి అవార్డు అందుకున్న డాక్టర్ స. లక్ష్మీనారాయణ ని బంధు మిత్రులు, శ్రేయోభిలాషులు అభినందించారు.

ఈద్గా దగ్గర నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్



నవతెలంగాణ-మక్తల్

మక్తల్ మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం ముస్లింలు పవిత్రంగా జరుపుకునే పెద్ద పండుగ అయిన బక్రీద్ పండుగ సందర్భంగా మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆదేశానుసారం శనివారం ఈద్గా దగ్గర నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బిల్డర్ తాయప్ప, ఇసాక్ తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగుల మాత్రల పంపిణీ పై అవగాహన



నవతెలంగాణ - మరికల్

మరికల్ మండల వనరుల కేంద్రం వద్ద శనివారం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీపై మండలంలోని పాఠశాలల ఉపాధ్యాయులకు వైద్య సిబ్బంది అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పీహెచ్‌సీ వైద్యులు కిరిటి, హర్షిత మాట్లాడుతూ ఈనెల 20 న నిర్వహించే జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా పాఠశాలలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీపై అవగాహన కల్పిస్తూ తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరత్నమ్మ, కన్మనూరు ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు బాల నారాయణ గౌడ్, పెద్ద చింతకుంట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవర్ధన్ గౌడ్, మండల వనరుల కేంద్ర సిబ్బంది ప్రవీణ్ కుమార్, శివకుమార్, అరుణ, పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా ఉప ముఖ్యమంత్రి జన్మదినం

నవతెలంగాణ-ఆత్మకూర్



ఆత్మకూరు పట్టణంలోనే మాజీ సర్పంచ్ మొగిలి గంగాధర్ గౌడ్ నివాసం దగ్గర రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జన్మదిన సందర్భంగా ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర గీత సంగం చైర్మన్ కే.నాగరాజు గౌడ్, ఆత్మకూరు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆర్.పరమేష్, నాయకులు తులసిరాజు, పట్టణ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు, మాజీ మండల అధ్యక్షులు రహమతుల్లా, రఫీక్, శ్రీనివాసులు, నాయకులు పాల్గొన్నారు.

ప్లాట్ల వివరాలు మున్సిపల్ కౌన్సిల్ ముందు ఉంచాలనీ వినతి



నవతెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో మున్సిపల్ కార్యాలయం నందు శుక్రవారం మున్సిపల్ కమిషనర్‌కు నాగరాజు పలు అంశాలతో కూడిన వివరాలు సమర్పించాలని కౌన్సిలర్లు, చైర్మన్, మున్సిపల్ కమిషనర్ నాగరాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కౌన్సిలర్లు మాట్లాడుతూ తమ పాలకవర్గం ఏర్పడిన తర్వాత 6 వెంచర్లకు అనుమతి పొందాయని, సంబంధిత 10శాతం ల్యాండ్‌లో కాంపౌండ్ వాల్ నిర్మాణం, టీ పార్కు ఏర్పాటు చేశామని, తమ పాలక వర్గం ఏర్పడక ముందు మేజర్ గ్రామపంచాయతీలో ఉన్నప్పుడు అనుమతి పొందిన లేఅవుట్లు ఎన్ని, అనుమతి పొందని లేఅవుట్లు ఎన్ని, మేజర్ గ్రామపంచాయతీలో 10శాతం ల్యాండ్ గ్రామం అప్పటి గ్రామ కార్యదర్శికి అప్పజెప్పిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు ఎన్ని, మున్సిపల్ ఏర్పడక ముందు మేజర్ గ్రామ పంచాయతీ లేఔట్‌లో 10శాతం ల్యాండ్‌లో అధికారులచే ఇవ్వబడిన ఇంటి నిర్మాణం పర్మిషన్లు, ఓపెన్ ప్లాట్లు వివరాలు మున్సిపల్ కౌన్సిల్ ముందు సమర్పించాలన్నారు. తమకు వ్యతిరేకంగా ధర్నా చేసిన వారు మేము ఎటువంటి అక్రమాలు చేయలేదని, కబ్జాలు చేయలేదని నిరూపిం చుకునే శక్తి మీలో ఉంటేనే తమపై ఆరోపణలు చేయాలని మున్సిపల్ కౌన్సిలర్లు మండిపడ్డారు. ఇటి కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్, కౌన్సిలర్లు చెన్నయ్య, వైస్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, మహేశ్వరి, పోషన్న, రామకృష్ణ, యాదమ్మ, తబుస్సుమ్ మోసిన్, తదితరులు పాల్గొన్నారు.

వాసవి క్లబ్ పలు సేవా కార్యక్రమాలు



నవతెలంగాణ-ఆత్మకూర్

పట్టణంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆదేశానుసారం వాసవి క్లబ్, వాసవి క్వీన్స్ ఆధ్వర్యంలో శనివారం సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాటర్ ట్యాంక్, ట్రాఫిక్ పోలీసులకు ఫ్లోరోసెంట్ జాకెట్, రెయిన్ కోట్, అంగన్వాడీ పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు, పలకలు సీలింగ్ ఫ్యాన్ పంపిణీ చేశారు. వీధి వ్యాపారులకు గొడుగులు ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో చీఫ్ గెస్ట్ రేణిగుంట్ల శ్రీనివాసులు, గెస్ట్ ఆఫ్ హానర్ కల్వ శ్రీనివాసులు, రీజియన్ చైర్మన్ కండే కృష్ణ, రీజియన్ సెక్రెటరీ గోటూరి వెంకటేష్, ప్రెసిడెంట్, నరేష్ సృజన, సెక్రెటరీ రాఘవేంద్ర దీప్తి, కోశాధికారి శివ, రాముని నీలేష్, రమేష్ శెట్టి, జోన్ చైర్మన్ నవీన్, రామకృష్ణ, మహేష్, శ్రీధర్, పవన్, రాము, రాఘవేంద్ర, వీణ, అర్చన, సుధా తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలనలో అందరూ భాగస్వాములు కావాలి

- ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



పెద్దకొత్తపల్లి : ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజలను భాగస్వాములు చేస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తే సమస్యలు ఉండవని అందరికీ ప్రభుత్వ ఫలాలు అందుతాయని ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు, నాగర్‌కర్నూలు ఎంపీ డాక్టర్ మల్లు రవి అన్నారు. మండల కేంద్రంలోని మండల మండల పరిషత్ కార్యాలయంలో శనివారం సర్వసభ్య సమావేశం ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి వారు అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ వివిధ శాఖలో పని చేస్తున్న ఏ అధికారి కూడా అవినీతి అక్రమాలకు పాల్పడకుండా నీతి నిజాయితీతో నిబద్ధతతో ప్రజలకు సేవ చేయాలనిసూచించారు. కార్యక్రమంలో పెద్ద కొత్తపల్లి జెడ్పీటీసీ మేకల గౌరమ్మ చంద్రయ్య, సింగల్ విండో చైర్మన్ బి.శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ లోకి నేని దీపిక లక్ష్మణ్ రావు, అధికారులు పాల్గొన్నారు.